www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం 26 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 238 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH






## ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం



**చేవెళ్ళ వెలుతురు జనవరి 25**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల మన్మర్రీలో విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, సూది దారం, కప్పగంతులు, తదితర ఆట పోటీలు నిర్వహించడం జరిగింది. వీటికి సంబంధించిన బహుమతుల కోసం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండ వెంకట్ రెడ్డి ఐదు వేల రూపాయల బహుమతులు విద్యార్థులకు శనివారం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో అందించడం జరిగింది. అదేవిధంగా గ్రామ బిజేపి సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి పది వేల రూపాయల సౌండ్ సిస్టం పాఠశాలకు బహుకరించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరడం జరిగింది. తల్లిదండ్రుల సమావేశాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యా యులు అనురాధ, ఉపాధ్యాయులు వెంకటమ్మ, మరియు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ విద్యార్థులకు గుడ్ టచ్, మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించి, దాతలకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనవరి 28న చలో మహేశ్వరం

- వేల గొంతులు లక్షల డప్పులు సన్నాహక ప్రదర్శన విజయవంతం చేద్దాం
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ
- శంకర్ పల్లి మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ



**శంకర్ పల్లి వెలుతురు జనవరి 25**

దొంతన్ పల్లి, గోపూలరం, గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా అశోక్, రాజు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శనతో మాదిగ వాడల్లో గడపగడప ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న మందకృష్ణ మాదిగ తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పులనే కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం జనవరి 28న మహేశ్వరంలో రంగారెడ్డి జిల్లా స్థాయి వెయ్యి గొంతులు లక్ష డప్పుల సన్నాహక మహా ప్రదర్శను విజయవంతం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది. అదేవిధంగా గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ హైదరాబాద్ తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ వచ్చే ప్రతి ఒక్కరు తన సంకకు డప్పు వేసుకొని రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మాదిగ సంస్కృతి అయిన మన ఆయుధం డప్పు ఈ డప్పు శబ్దంతోనే వర్గీకరణ వ్యతిరేకుల గుండె ఆగేలా వెయ్యి గొంతులు లక్ష డప్పులతో సమాధానం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం కాబట్టి ప్రతి కుటుంబం సంకకు డప్పు వేసుకొని హైదరాబాదు తరలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సినియర్ నాయకులు లో లక్ష్మయ్య, నర్సింలు, సంజీవ రామచంద్రర్,గొట్టయ్య, సామయ్య యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కాలేయ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం...

-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...



**కూకట్ పల్లి జనవరి 25 వెలుతురు:**

ఉచిత కాలేయ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కెపిహెచ్బి కాలనీ వసంత నగర్ సొసైటీ నందు రెనోవా హాస్పిటల్ వారి సౌజన్యంతో మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత కాలేయ స్క్రీనింగ్ టెస్ట్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే ఈ పరీక్షల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి టెస్టులు ప్రస్తుతానికి ఎక్కడ అందుబాటులో లేవని ఇంతటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు మందలపు సాయిబాబా చౌదరిని అభినందించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సుమారు 200 మందికి పైగా హాజరై కాలేయం కు సంబంధించిన టెస్టులు చేపించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న గోరే, కాలనీవాసులు శ్యామలరాజు, కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, రత్నాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలటీ అభివృద్ధిలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్**





**శంకర్ పల్లి వెలుతురు జనవరి 25**

శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఐదు సంవ త్సరాల కాల పరిమితిలో దాదాపు 100 కోట్ల రూపాయల పనులు చేసి శంకర్పల్లి పట్టణ రూపు రేఖ లను మార్చేందుకు అవకాశం కల్పించిన మున్సి పల్ పరిధిలోని ప్రజలందరికీ మనసా వాచా కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయ లక్ష్మి ప్రవీణ్ కుమార్. కోవిడ్ సమయం లో ఉచితంగా నిత్య అవసర సరుకులు పంపిణీ చేయడం, మున్సి పాలిటీ పరిధిలో గతంలో ఎప్పుడూ లేనంత అభివృద్ధి కి దోహదం పడడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల కాల పరిమితిలో దాదాపు రెండు సంవత్సరాలు కోవిడ్ కారణంగా కాలపరి మితిని సద్వినియోగం చేసుకోలేకపోయామని మిగిలిన మూడు సంవత్సరాలను ఉపయోగిం చుకొని రంగారెడ్డి జిల్లాలో శంకర్ పల్లి మున్సి పాలిటీనీ గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టేందుకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ చేవెళ్ల పార్ల మెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి, ప్రస్తుత చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తోడ్పాటు తో పట్టణ పరిధిలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. మున్సిపాలిటీగా మారిన తర్వాత శంక ర్పల్లి నుండి హైదరాబాద్ వెళ్లే రహదారి పట్ట ణానికి వన్నెతెచ్చిందని ఆమె తెలిపారు. శంకర్ పల్లి నుండి హైదరాబాద్ వెళ్లే రోడ్డు గతంలో ఎలా ఉండే మున్సిపాలిటీగా మారిన తర్వాత ఎలా మారిందో ప్రజలు గమనించాలని ఆమె కోరారు. మున్సిపాలిటీలో చేసిన ప్రతి కార్యక్రమం వెనకాల మా కౌన్సిల్ కృషి ఉందని ఆమె తెలిపారు. కొన్ని సందర్భా లలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో ముఖ్యమంత్రి స్థాయి వరకు వెళ్లి పట్టణానికి చెందిన అనేక పనులు మంజూ రు చేయించు కొని రావడం జరిగిందని ఆమె వివరించారు. పట్టణ పరిధిలో గతంలో ఎప్పుడూ లేనంత సిమెంట్ రోడ్ల ఏర్పాటుతో పట్టణ రూపురేఖలన్నీ మార్చేందుకు కౌన్సిలర్ల సహకారంతో పూర్తి చేయడం జరిగిందని ఆమె వివరించారు. అభివృద్ధి పథంలో పట్టణాన్ని మరింత ఉన్నత స్థానంలో నిలబెట్టేందుకు రాబోయే రోజుల్లో చేపట్టవలసిన పనులను నిర్ణయించి అందుకు శంకుస్థాపనలు చేసి సంబంధిత విభాగాల నుండి నిధులను కూడా కేటాయింపు చేయించడం జరిగిందని ఆమె తెలిపారు. మా ల క్ష్యాన్ని పూర్తి చేసేందుకు అవకాశం ఉన్న మేరకు పనిచేయడం జరిగిందని అందుకు సహకరించిన మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు కౌన్సిలర్లకు ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.











# ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని డబ్బుల కోసం ఆకతాయిలు చెప్పే మాటలు నమ్మి మోసపోకండి

**- గాదె శివ చౌదరి..**

**కూకట్ పల్లి జనవరి 25 వెలుతురు:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో అవినీతికి తావులేదని ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు చేకూరుతుందని గతంలోనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి పేర్కొన్నారు. శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో పేదలు, లబ్ధిదారులకు ఎవరికి ఇల్లు మంజూరు చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆశావాహుల సంఖ్య అధికంగా ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అర్హులందరికీ ఇందిరమ్మ ఇళు మంజూరు అవుతాయని అన్నారు. ప్రస్తుతం సొంత స్థలాలు



ఉన్న లబ్ధిదారులకు ఐదు లక్షల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. లబ్ధిదారులు వారికి నచ్చిన విధంగా వారి సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే అవకాశం ఉందన్నారు. కొంతమంది వ్యక్తులు పార్టీని అప్రతిష్టపాలు చేస్తూ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారని అలాంటి ఆకతాయిల దృష్టిలో పడి ప్రజలు మోసపోవద్దన్నారు. ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని డబ్బులు అడిగి మోసం చేయదలచిన వ్యక్తులపై కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కి దృష్టికి తీసుకువస్తే ప్రజలను మోసం చేసే వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా జరుగుతుందన్నారు. అర్హులందరికీ తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేయబడతాయని అయితే అందరికీ ఒకేసారి ఇవ్వలేము కాబట్టి విడతల వారీగా మంజూరు చేయబడతాయని పేర్కొన్నారు.

## జహీరాబాద్ లో జాతీయ ఓటు హక్కు దినోత్సవం సందర్బంగా భారీ ర్యాలీ

**జహీరాబాద్ వెలుతురు జనవరి 25:**

జాతీయ ఓటు హక్కు దినోత్సవంను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఓటు హక్కు దినోత్సవ ర్యాలీను స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయం నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు నిర్వహించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు ను సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ, ఎంఈఓ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, మైనార్టీ రెసిడెన్షియల్ అల్గోల్ పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.





www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
ఆదివారం 26 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 238 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిను, పార్టీ సంఘటన మంత్రి చంద్రశేఖర్ లను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:**
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిను, తెలంగాణ బీజేపీ పార్టీ సంఘటన మంత్రి చంద్రశేఖర్ లను ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ శనివారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో పార్టీ నిర్మాణం రాష్ట్ర రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. ఎమ్మెల్యే వెంట బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్ ముస్తాపురే ఉన్నారు.



# నేడు ప్రారంభం కానున్న ప్రభుత్వ కీలకమైన ప్రజా పథకాలు

**ప్రభుత్వ పథకాల అమలు పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్**



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ? జనవరి 25:**
ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో శనివారం అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు. ప్రజా పాలన పథకాలపై చర్చ.చెప్పిన మాట ఇచ్చిన వాగ్దానం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉన్నది రేపటి నుంచి కార్యరూపం దాల్చనున్నది, ఈ సమీక్ష సమావేశంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడురు, తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకుఇచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు పథకాలు జనవరి26నుండిప్రారంభిస్తున్నామని చెప్పారు,గ్రామ సభలలో లక్షలాదిగా అప్లికేషన్స్ వచ్చాయి.వచ్చిన ప్రతి అప్లికేషన్స్ క్రోడీకరించి అర్హత కలిగిన ప్రతి చివరి వ్యక్తి వరకు ఇవ్వాలని క్యాబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం. జనవరి 26 నాడు భారత రాజ్యాంగం అమలులోకి తెచ్చుకున్న రోజుఅటువంటి

మిగతా4లో..



## ఈనెల 31 న ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన

- సీఎం రేవంత్ రెడ్డి

- వందేళ్ల అవసరాలకు తగినట్లుగా హాస్పిటల్ నిర్మాణం
- ఆధునిక వసతులతో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం


(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 25:**
రానున్న వందేళ్ల అవసరాలకు తగినట్లు పూర్తి ఆధునిక వసతులతో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఆసుపత్రి కొత్త భవనాల నిర్మాణానికి సంబంధించి ఏ విషయంలోనూ రాజీపడొద్దని అధికారులకు సూచించారు. గోషామహల్‌లో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి ఈ నెల 31న ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు.ఉస్మానియా ఆసుపత్రి భవన నిర్మాణాలతో పాటు బోధన సిబ్బంది, విద్యార్థి,

మిగతా4లో..

## మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం

- గాదె రమేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్ జె ఎఫ్

**నల్లగొండ వెలుతురు జనవరి 25:**



సామాజిక ఉద్యమ నేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ హర్షం వ్యక్తం చేశారు. అనగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం గత 30 ఏళ్లుగా ఎన్నో పోరాటలు నిర్వహించిన మందకృష్ణ మాదిగకు అవార్డును ప్రకటించడంతో పోరాటలకు గుర్తింపునిచ్చినట్లు అయిందని పేర్కొన్నారు

## ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకుందాం

- ఎన్నికలయ్యేదాకా కష్టపడండి
- పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్ల ఇండ్లకు వెళ్లండి
- కాంగ్రెస్ మోసాలను ఎండగట్టండి
- బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్

మిగతా4లో..



## ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం

- రక్షణ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలుకోసం యత్నం
- భారత్ , ఇండోనేసియా మధ్య పలు ఒప్పందాలు

**న్యూఢిల్లీ,జనవరి25( వెలుతురు):**
ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్ , ఇండోనేసియా నిర్ణయించాయి. ముఖ్యంగా రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలు జరిగేలా ముందుకు వెళ్లేందుకు అంగీకరించాయి. ఈ మేరకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో, ప్రధాని మోదీ మధ్య జరిగిన సమావేశంలో ఒప్పందం కుదిరింది. సుబియాంతో మూడు రోజుల భారత్ పర్యటనకు వచ్చిన సంగతి



తెలిసిందే. ఆదివారం దిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరగనున్న రిపబ్లిక్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శనివారం సమావేశం ముగిసిన అనంతరం ఇరుదేశాల నేతలు మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ఇండోనేసియా కీలక భాగస్వామి అని మోదీ

మిగతా4లో..

## పండగ వాతావరణంలో పథకాల ప్రారంభం

- మండలానికో గ్రామం ఎంపిక చేసి అందచేత
- గ్రామసభలో లబ్దిదారులు హాజరయ్యేలా చూడాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ ఆదేశాలు



**హైదరాబాద్,జనవరి25( వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతీ మండలంలో

మిగతా4లో..

## సనాతన ధర్మం ఓ మహావట వృక్షం



- దానిని చిన్నచిన్న పొదలతో పోల్చలేం
- యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్

**ప్రయాగ్‌రాజ్,జనవరి25( వెలుతురు):**
సనాతన ధర్మాన్ని వటవృక్షంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభివర్ణించారు. ఇతర పొదలతో దానిని పోల్చరాదని అన్నారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్‌లో విశ్వ హిందూ పరిషత్ ఏర్పాటు చేసిన సంత్ సమ్మేళన్‌లో ఆయన మాట్లాడుతూ, తీర్మానాలు కార్యరూపంలోకి రావాలంటే ఓర్పు అవసరమని, ఓర్పులేకుంటే ఏమీ

మిగతా4లో..

## లక్ష్యం దిశగా దేశం పయనం

- ఈ గణతంత్రం మనకు ప్రత్యేకం
- విముక్తి ప్రదాతలను స్మరించుకునే సమయం
- జాతికిచ్చిన సందేశంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,జనవరి25( వెలుతురు):**
ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది. దేశం మొత్తం గర్వించదగిన సందర్భం ఇది. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతోందని ఆమె అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

మిగతా4లో..



## సోదరి సకలమ్మ కు ఘన నివాళులు అర్పించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 25:**
దివంగత తన అక్క చీటి సకలమ్మ పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి, ఘన నివాళులు అర్పించిన బీఆర్ఎస్ అధినేత, మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఇతర పార్టీల నాయకులు సైతం పాల్గొన్నారు,శోకతప్తులైన సాకలమ్మ వారి కుటుంబ సభ్యులను మరియు బంధువులను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,హరీష్ రావు ఇతర పార్టీ నేతలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు,





## తెలంగాణ పునర్నిర్మాణానికి సహకరించకపోతే ద్రోహులుగా మిగిలిపోతారు

- భారీగా పెట్టుబడి తెస్తే కేంద్రమంత్రి ఖట్టర్ అభినందించారు
- కట్టర్ ను చూసి బిజెపి, బీఆర్ఎస్ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలి
- సోషల్ మీడియాని అడ్డుపెట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు
- ఎప్పుడొచ్చామన్నది కాదు బుల్లెట్ దిగిందా లేదా..?
- పదేళ్లలో కేసీఆర్ చేయలేనిది రెండేళ్లలోనే సీఎం రేవంత్ చేసి చూపించారు
- తెలంగాణ అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- కడుపుబ్బరంతో తప్పుడు మాటలు మాట్లాడితే ఖబడ్దార్
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇందిరా శోభన్ ఫైర్

**హైదారాబాద్, వెలుతురు జనవరి 25:**
తెలంగాణ పునర్నిర్మాణానికి సహకరించకపోతే ద్రోహులుగా మిగిలిపోతారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఏందిరా శోభన్ హెచ్చరించారు. తెలంగాణ కు వచ్చిన పెట్టుబడులపై బిజెపి, బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను ఆమె తిప్పి కొట్టారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను అందించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కేంద్రం నుంచి నిధులు రావడంలో జాప్యం చేస్తున్న వెనకడుగు వేయడం లేదన్నారు. కానీ రేవంత్ రెడ్డి తన నైపుణ్యంతో దావోస్ వెళ్లి 2 లక్షల

మిగతా5లో..

(మొదటి పేజీ తరువాయి..)

## నేడు ప్రారంభం కానున్న ప్రభుత్వ కీలకమైన ప్రజా పథకాలు

పవిత్రమైన రోజున రాష్ట్ర ప్రజలకి అంకితమై వారి అభివృద్ధి కోసం తీసుకున్న ఈ పథకాలు అమలు చేయాలని క్యాబినెట్ నిర్ణయంగా రేపు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు,చెప్పిన మాట ప్రకారం.ఇచ్చిన వాగ్దానం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉన్నది. రేపటి నుండి కార్యరూపం దాల్చనున్నదన్నారు,మండలానికి ఒక గ్రామం యూనిట్ గా సాచురేషన్ పద్ధతిలో మొదలు పెడుతున్నాం. లబ్ధి దారుల ఎంపిక కోసమే గ్రామసభలు నిర్వహించాం. రేషన్ కార్డులు,రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.రేపటి నుండి ఈ 4 పథకాలు అమలు అవుతాయని సీఎం అన్నారు,ఈ ప్రక్రియ మొత్తం మార్చ్ చివరి వరకు పూర్తి చేస్తాం. ఎకరానికి రూ. 12,000.ఎలాంటి షరతులు లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూములన్నిటికీ ఎన్ని ఎకరాలు అయినా రైతు భరోసా ఇస్తామన్నారు,ఆర్థిక భారం ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఒక విధాన పరమైన నిర్ణయం క్యాబినెట్ అంతా కలిసి తీసుకున్నాం.ఏడాదికి రూ. 12,000 ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి కనీసం 20 రోజుల పని చేసిన భూమి లేని నిరుపేద వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు,రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్దిదారులను గ్రామసభలో పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని సీఎం తెలిపారు,

## ఈనెల 31 న ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన

విద్యార్థినులకు వేర్వురుగా నిర్మించే హాస్టల్ భవనాల విషయంలోనూ పూర్తి నిబంధనలు పాటించాలని చెప్పారు. ఆసుపత్రి నిర్మాణంపై మంత్రి దామోదర రాజనర్సింహ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించి పలు సూచనలు చేశారు.ఆసుపత్రి భవన నిర్మాణాలు, పార్కింగ్, ల్యాండ్ స్కేప్ విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలి. ఆసుపత్రికి రాకపోకలు సాగించేలా నలువైపులా రహదారులు ఉండాలి. అవసరమైన చోట ఇతర మార్గాలను కలిపేలా అండర్‌పాస్‌లు నిర్మించాలి. ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులు, విజిటర్స్ వాహనాలు నిలిపేందుకు వీలుగా అండర్‌గ్రౌండ్‌లో రెండు ఫ్లోర్లలో పార్కింగ్ ఉండాలి. డార్మిటరీ, ఫైర్ స్టేషన్, క్యాంటిన్, మూత్రశాలలు, ఎస్టీపీలు నిర్మించాలి. కొన్ని సందర్భాల్లో ముఖ్యంగా పిల్లలు విదేశాల్లో స్థిరపడిన వారు వచ్చేందుకు రెండు మూడు రోజులు పడుతోందని.. అప్పటి వరకు మృతదేహాలను భద్రపర్చేందుకు ఆధునిక సౌకర్యాలతో మార్చురీ, బాడీ ఫ్రీజింగ్ సదుపాయాలతో నిర్మాణాలు ఉండాలి,అవయవాల మార్పిడి. అత్యవసర సమయాల్లో రోగుల తరలింపునకు వీలుగా హెలీ అంబులెన్స్‌లువినియోగిస్తున్నందున హెలీప్యాడ్ నిర్మాణం కూడా చేపట్టాలి. ఆసుపత్రిలో అడుగుపెట్టగానే ఆహ్లాదకర వాతావరణం ఉండేలా తీర్చిదిద్దాలి. ఆసుపత్రి భవన నిర్మాణాలకు సంబంధించిన నమూనాల్లో పలు మార్పులు చేర్పులను సూచించారు.

## ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకుందాం

**కరీంనగర్ వెలుతురు జనవరి 25:**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో శరవేగంగా దేశాభివృద్ధి జరుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మోదీ పాలనలోనే పట్టభద్రులు, ఉపాధ్యాయులు సహా అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమని చెప్పారు. రోజ్ గార్ మేళా పేరుతో ఇచ్చిన హామీ మేరకు ఎక్కడా అవినీతి ఆరోపణలకు తావులేకుండా 9 లక్షల 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు.శనివారం రోజున కరీంనగర్ లోని శుభమంగళ గార్డెన్స్ లో కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో నూతనంగా నియమించిన బీజేపీ మండలాధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, గోదావరి అంజిరెడ్డితోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్ డి.శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, గోదావరి అంజిరెడ్డి లను సమావేశానికి హాజరైన నేతలకు గంగాడి కృష్ణారెడ్డి పరిచయం చేశారు. ఈసారి ఎలాగైనా రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకునే దిశగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేసి టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలని కోరారు. దీంతోపాటు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పేరుతో చేసిన మోసాలను వివరించాలన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ భ్రుతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, పీఆర్సీ పెంపు, 317 జీవో సవరణ, డీఏ బకాయిల చెల్లింపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ హామీలను తుంగలో తొక్కిన అంశాన్ని విస్తృత ప్రచారం చేయాలని కోరారు.

## పండగ వాతావరణంలో పథకాల ప్రారంభం

ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితాను గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. జాతీయ పర్వదినమైన గణతంత్ర దినోత్సవంనాడు ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషాద్రి, చంద్ర శేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ , పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు. రేపు, 26 వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు. నాలుగు పథకాలకు గాను రేషన్ కార్డులకు సంబంధించి తహసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్, ఇందిరమ్మ ఇండ్లకు గాని ఎండీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీమ్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకం ఏపీఓ టీమ్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. పథకాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఈ రోజు సాయంత్రం నుండే మొదలు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ప్రతీ గ్రామానికి మండల స్పెషల్ అధికారి ఇంఛార్జిగా నియమించాలన్నారు. జిల్లా కలెక్టర్లు అర్హుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.

## సనాతన ధర్మం ఓ మహావట వృక్షం



సాధించలేమని అన్నారు. 'సనాతన్' అనేది ఒక పెద్ద వటవృక్షమని, చిన్నచిన్న పొదలతో దానితో పొల్చరాదని సూచించారు.మహాకుంభమేళాలో అతిపెద్ద సంత్ సమ్మేళన్ నిర్వహించిన వీహెచ్‌పీ కృషిని యోగి ఆదిత్యనాథ్ అభినందించారు. 'మహాకుంభ్ నగర్‌లో భారతదేశ సనాతన సంప్రదాయాన్ని యావత్ ప్రపంచం వీక్షించింది. ఇంతపెద్ద ఈవెంట్‌ను అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన వీహెచ్‌కి, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అయోధ్యలో రాముల వారి ప్రతిష్ఠ కోసం 500 ఏళ్ల వేచిచూశాం. ఎట్టకేలకు అయోధ్యకు రాముడు తిరిగివచ్చిన విషయాన్ని మనమంతా గుర్తుంచుకోవాలి' అని అన్నారు. విశ్వసనీయత, అధునికత మేళవించిన మహాకుంభ్‌ను ఇప్పుడు మనమంతా చూస్తున్నామని ఆదిత్యనాథ్ అన్నారు. ' సనాతన ధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరూ గత ఏడాది 500 ఏళ్ల నిరీక్షణకు తెరపడి, అయోధ్యలో భవ్యరామాలయ నిర్మాణం జరగడం చూశారు. యావత్ ప్రపంచం వీక్షించింది. 2016లో 2 లక్షల 36 వేల మంది భక్తులు అయోధ్యను సందర్శించే 2024లో ఆ సంఖ్య 10 నుంచి 12 కోట్లకు చేరుకుంది' అని తెలిపారు. గత పది రోజుల్లో 10 కోట్ల మంది భక్తులు మహాకుంభ్‌లో పవిత్ర స్నానాలు ఆచరించారని, రాబోయే 35 రోజుల్లో ఈ సంఖ్య 45 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నామని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. మహాకుంభ్ ఆధ్యాత్మిక కార్యక్రమం ఐక్యతా సందేశాన్ని చాటుతోందని, ప్రపంచంలోని నలుమూలల ప్రజలను మహాకుంభ్‌కు ఆహ్వానించామని చెప్పారు. ఇక్కడ అన్నపానాదులు, బసకు ఎలాంటి కొరతా లేదని చెప్పారు. సామరస్యం, కరుణ, అందరూ ఒక్కటేనన్న సందేశాన్ని మహాకుంభ్ ద్వారా ప్రపంచానికి చాటిచెప్పనున్నట్టు యోగి తెలిపారు.

## విద్యార్థులను ఓటర్ డే గురించి అవగాహన కార్యక్రమం




**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:** శనివారం రోజున ఓటర్స్ డే సందర్భంగా హిమాయత్ నగర్ నందు అన్ని పోలింగ్ కేంద్రాల నందు ఓటర్ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది శనివారం రోజున అన్ని కేంద్రాల నందు బిఎల్వోలు హిమాయత్ నగర్ ఓటర్లు నమోదు చేసుకోవడానికి అందుబాటులో ఉన్నారు గురునానక్ స్కూల్ నందు భావిభారత పౌలురైన విద్యార్థులను ఓటర్ డే గురించి అవగాహన కల్పించడానికి వారు తెలుసుకోవడంతో పాటు



తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని డేస్ ప్రతిజ్ఞను చేయించడం జరిగింది ఓటర్స్ డే గురించి వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది, గురు నానక్ స్కూల్ ప్రిన్సిపల్ మేడం సుందరి గారు, సునీత సంగ్రామ్, అంబిక, నివేష్, రబ్జుత్ సింగ్, బూత్ లెవెల్ ఆఫీసర్ ప్రేమలత గారు, పాల్గొనడం జరిగింది.

## ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం

వ్యాఖ్యానించారు. 10 సభ్యదేశాలు కలిగిన ఆసియాన్‌తో పాటు ఇండో పసిఫిక్ కూటమిలో ఇండోనేసియాకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సంబంధాలను నెరపేందుకు ఇరుదేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ద్వైపాక్షిక విధానాలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో భారత్, ఇండోనేసియా కలిసి పని చేయబోతున్నట్లు చెప్పారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనానౌకల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో సముద్ర రక్షణను బలోపేతం చేసే దిశగా ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందం జరిగింది. కృత్రిమమేధ, ఇంటర్నెట్, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనపై ఇరుదేశాలు పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు ఇండోనేసియా కూడా సిద్ధంగా ఉందని ఆ దేశ అధ్యక్షుడు సుబియాంతో అన్నారు. ఫిన్‌టెక్, ఏఐ, ఐవోటీ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వంటి రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

## లక్ష్యం దిశగా దేశం పయనం

ప్రసంగించారు. 'అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగింది. భరతమాత విముక్తి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాల్సిన తరుణమిదని అన్నారు.. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకొన్నాం. వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలు మార్చుకున్నాం. ఈ ఏడాది కొత్త చట్టాలు రూపొందించి అమల్లోకి తెచ్చాం' అని రాష్ట్రపతి తెలిపారు.ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత 1947 ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి మనకు స్వాతంత్య్రం వచ్చినప్పటికీ, 1950 జనవరి 26న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చింది. మనం ఈరోజు స్వేచ్ఛగా బతుకుతున్నా మంటే స్వాతంత్య్రం కోసం పోరాడిన యోధుల చలవే. అయితే ఈ విషయం గురించి చాలా మందికి తెలియకపోవడం విచారకరం. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ప్రతి ఏటా ఇదే రోజున రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం భ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది. ఆ‌ూడు సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర దినోత్సవంగా పరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను నియమించారు. ‌ూజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది. తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన ప్రస్తుత పార్లమెంట్ దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అప్పటినుంచి ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.



# సంపాదకీయం..

## ప్రహసనంగా ఓటర్ల దినోత్సవం !

ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవం ఓ ప్రహసనంగా సాగుతోంది. దేశ ఓటర్లలో చైతన్యం కలిగించండంలో.. పక్కాగా ఆధార్ తరహాలో ఓటరు కార్డు అందించడంలో... కచ్చితంగా పౌరులంతా ఓట్లు వేసేలా చర్యలు తీసుకోవడంలో..ఎన్నికల సంఘం విఫలం అవుతూనే ఉంది. ఒక్క శేషన్ కాలంలో తప్ప ఎప్పుడు కూడా ఎన్నికల సంఘం పటిష్టంగా పనిచేయలేకపోయింది. ఎన్నికల సంఘం ఉందన్న బయం లేకుండా పోయింది. ఓట్లు నమోదు చేసుకోవడం మొదలు, ఓట్లను నిలబెట్టుకోవడం, అడ్రస్ మార్పించుకోవడం వంటివన్నీ ఓ ప్రహసనంగా మారాయి. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రభుత్వం ఏర్పడడానికి ఓటే ఆయుధం. కానీ ఆ ఓటు బలంగా, నిర్భయంగా వేయగలిగేలా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్నికల్లో 40,50 శాతం మించి ఓట్లు నమోదు కావడం లేదు. ఓటేయకున్నా ఫర్వాలేదన్న వాదన బలపడి పోయింది. ఓటేయకుంటే క్రమశిక్షణా చర్యలు లేవు. దేశంలో పక్కాగా ఓటు నమోదు..పక్కాగా ఓటరు కార్డు, ఓటేయకపోతే చర్యలు వంటివి ఉండాల్సిందే. అప్పుడే జాతీయ ఓటరు దినోత్సవానికి అర్థం ఉంటుంది. జాతీయ ఓటర్ల దినోత్సవాన్న ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా నిర్వహిస్తున్నాయి. ప్రతి ఏటా జనవరి 25న భారతదేశం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటోంది. 1950లో భారత ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ కేంద్రం ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తోంది. ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేందుకు 2011 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు పోత్సహించేలా ఏటా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది 'నైథింగ్ లైక్ ఓట్.. ఐ ఓట్ ఫర్ ష్యూర్' థీమ్‌తో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఓటేయకుండా ఉంటున్న వారిలో అత్యధిక శాతం యువతే అని గుర్తించాలి. దేశంలో యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు 2011లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రవేశపెట్టారు. చాలా మంది అర్హత గల యువత ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదని అప్పటి కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్యను అధిగమించేందుకు చొరవ చూపింది. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని అప్పటి ప్రభుత్వం.. యువతను ఓటర్లుగా నమోదు చేయించడం, వారికి ఓటర్ గుర్తింపు కార్డులు మంజూరు చేయడంపై దృష్టి పెట్టింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం అమలు లోకి వచ్చిన రోజును ఒక ప్రత్యేక దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. దానికి జాతీయ ఓటర్ల దినోత్సవంగా నామకరణం చేసింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 25న వేడుకగా ఈరోజును క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. అయితే ప్రజల్లో నిర్లిప్తతత, రాజకీయాల ప్రమేయం వంటివన్నీ దీనిని నీరుగారుస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం. అందు కోసం ఈ రోజున వారికి ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, 18సంవత్సరాలు నిండిన యవతను ఓటర్లుగా నమోదు చేయిస్తుంటారు. అలాగే ఎన్నికల పక్రియలో వారంతా చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం ఓటర్ల దినోత్సవ ప్రధాన లక్ష్యం. మొదటిసారి ఓటర్‌గా నమోదు చేసుకునే వారికి సహాయం చేయడం, నూతన ఓటర్ గుర్తింపు కార్డులు అందించడం వంటి పనులు అధికారులు చేస్తుంటారు. అలాగే ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేలా బహిరంగ ర్యాలీలు, చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఓటింగ్ పక్రియ, ఓటు ప్రభావం గురించి అవగాహన కల్పించే ప్రచారాలు చేస్తున్నారు. అలాగే అక్షరాస్యతను ప్రోత్సహించడంలోనూ జాతీయ ఓటర్ల దినోత్సవం కీలక పాత్ర పోషిస్తోంది. 'ప్రతి ఓటు లెక్కించబడుతుంది. మీ స్వంత ప్రజాస్వామ్యంలో ప్రేక్షకుడిగా ఉండకండి. మీ ఓటు హక్కును వినియోగించుకోండని జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బుల్లెట్ కన్నా బ్యాలెట్ బలమైనది. 'ఓటు విలువైనది. ఇది అత్యంత పవిత్రమైనది. ప్రజాస్వామ్యంలో మనకు ఉన్న అత్యంత శక్తివంతమైన సాధనం ఓటు అన్న విషయాన్ని ఏటేటా గుర్తు చేస్తున్నా..భారతీయ ఓటర్లలో నిర్లిప్తత తొలగించలేకపోతున్నాం. ఓ మంచి నేతను ఎన్నుకో వాలంటే ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటిది. అందుకే ప్రజలు కూడా ఓటు విలువ తెలుసుకోవాలి. లేకుంటే ఎవరో కొందరు ఎన్నికవుతూ..మనమీద స్వారీ చేస్తుంటారు. మనం ఓటు వేయ కున్నా పాలకులుగా ఉంటారు. ఇదిలావుంటే ఎన్నికల సంఘం అధికార పార్టీకి కీలుబొమ్మగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల సంఘం పనితీరుపై భాజపా, కాంగ్రెస్‌ల మధ్య పోస్టల వార్ నడిచింది. ఈసీపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించగా.. కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేశారు. నిజానికి ఎవరు అధికారంలో ఉన్నా ఇసి పనిచేసుకునేలా చేయడం లేదు. వేలుపెట్టడం ఎక్కువైంది. జాతీయ ఓటర్ల దినోత్సవం అనేది శక్తిమంతమైన మన ప్రజాస్వామ్యానికి గుర్తు. ఇది ప్రతి పౌరుడికి తన ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశాన్ని కల్పిస్తుంది. మన భవిష్యత్తుకు ఇది ఎంతో ప్రాముఖ్యమైనది. ఈ విషయంలో ఎన్నికల సంఘం పనితీరును మెరుగు పర్చుకుని స్వతంత్రంగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయి. పోలింగ్ పక్రియను ఆధునికీకరించడంతో పాటు ప్రజలు స్వేచ్ఛగా ఓటేసేలా, ఓటు నమోదును పద్దతిగా చేసేలా ప్రక్రియను బలోపేతం చేసేందుకు ఈసీ కృషి చేయాల్సి ఉంది. అయితే గత పదేళ్లుగా భారత ఎన్నికల సంఘం పనితీరు క్షీణించిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఎవరెన్ని విమర్శలు చేసినా... మన ఎన్నికల పక్రియ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకొని, ఆదర్శంగా నిలిచిందనే చెప్పాలి. ప్రతి పౌరుడికి ఓటుహక్కు అనేది పట్టణస్థాయి నుంచి అట్టడుగు స్థాయి వరకు విస్తరించింది. మన ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి మన సంస్థల స్వతంత్రతను కాపాడుకోవడం ముఖ్యం. అందుకు మరింతగా ఇసి బలోపేతం కావాల్సిన అవసరం ఉంది.

# నేటినుంచి రైతుభరోసా

- అసలుసిసలు రైతులకే పథకం
- ఆశగా చూస్తున్న జిల్లా రైతాంగం

**నిజామాబాద్,జనవరి25( వెలుతురు):**



కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రకటించిన రైతుభరోసా పథకం సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. నేటినుంచి పథకం మలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతు భరోసాలో భాగంగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత మాట మార్చి ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని ప్రకటించింది. రైతులకు పెట్టుబడి సాయాన్ని ఈ నెల 26 నుంచి అందజేస్తామని ప్రకటించిన ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించడానికి అధికారులు గ్రామాల్లో పర్యటించి సభల ద్వారా వివరాలు సేకరించారు. ఈనెల 20 వరకు భూముల గుర్తింపు పక్రియ నిర్వహించగా, 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు ఏర్పాటు చేసి అనర్హుల జాబితాను ప్రదర్శించారు. భూ భారతి పోర్టల్‌లో నమోదై ఉన్న వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు ఏడాదికి రూ.12 వేలు అందించనున్నారు. ఇండ్లు, కాలనీలుగా మారిన భూములు, లే అవుట్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు ఉపయోగించేవి, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుగుణంగా లేని భూములకు రైతు భరోసా వర్తించదు. వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గ్రామాలవారీగా భూముల గుర్తింపు పక్రియ చేపట్టారు. ప్రతి గ్రామ పట్టాదారు పాసు పుస్తకాల జాబిజాతో పాటు విలేజ్, గూగుల్ మ్యాప్ సహాయంతో గ్రామాల్లో పర్యటించి భూములను పరిశీలించారు.

అనంతరం మండల తహసీల్దార్, వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల్లోని సర్వే నంబర్లను పరిశీలించి సాగులో లేని భూములను నిర్ధారించారు. ఇలా గుర్తించిన వాటిని గ్రామసభలో వినిపించి ఆమోదం తీసుకున్నారు. ల్గ÷తు భరోసా పథకం విషయంలో రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం రూ.2 లక్షల రుణమాఫీ మాదిరి కాకుండా సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎన్ని ఎకరాలున్నా అందించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా మొదట ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని మాట తప్పి ఇప్పుడు రూ.12 వేలు ఇస్తామంటుందని, నామ్‌కే వాస్తేగా కాకుండా అర్హులైన రైతులందరికీ ఈ సాయం అందించాలని అన్నదాతలు కోరుతున్నారు. ఇండ్లు, కాలనీలుగా మారిన భూములు, లే అవుట్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు ఉపయోగించేవి, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుగుణంగా లేని భూములకు భరోసా ఇవ్వమని ముందే తేల్చారు. ఈ క్రమంలో నేటినుంచి భరోసా పథకం అమల్లోకి రానుంది.

# కేస్లాపూర్‌లో నాగోబా జాతర సందడి

- గంగాజలంతో వచ్చిన మెస్రం వంశీయులు
- భారీగా ఏర్పాట్లు చేసిన జిల్లా అధికార యంత్రాంగం

**ఆదిలాబాద్,జనవరి25( వెలుతురు):**







ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లో నాగోబా జాతర సందడి నెలకొంది. ఏటా నిర్వహించే ఈ జాతరకు వేలాదిగా గిరిజనులు తరలివస్తారు. జాతరకు పొరుగున ఉన్న మహారాష్ట్రతో సహా సుదూర ప్రాంతాల నుండి ఉన్నతాధికారులు, ఆదివాసీ మెస్రం వంశీయులు, తదితర భక్తులు ఈ జాతరకు తరలివస్తారు. ఈ నెల 28న రాత్రి మహాపూజ, 31న ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుంది. ఇందుకోసం జిల్లా యంత్రాంగం పక్కగా ఏర్పాట్లు చేసింది. జాతర ఏర్పాట్లపై అధికారులు పనులు పూర్తి చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేలా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా నాగోబా జాతరకు సంబంధించిన పరిసర ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు. మర్రిచెట్టు ప్రాంతం, కోనేరు, గోవాడ్, తై బజార్, స్టాల్స్, దేవాలయ ప్రాంతం, తదితర ప్రాంతాలలో చేపడుతున్న పనులను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతర ఏర్పాట్లు, చేపట్టవలసిన పనుల వివరాలను వివిధ శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. నాగోబా జాతర ఏర్పాట్లపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఎండోమెంట్ అధికారులు,ఇతర జిల్లా ఉన్నతాధికారులతో ఇటీవల సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమైన శాఖలకు సంబంధించిన విధులను షిఫ్ట్ ల వారిగా కేటాయించడం జరిగిందనీ, వారం రోజుల పాటు జరిగే నాగోబా జాతరలో సంబంధిత అధికారులు విధులు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ముఖ్యమైన కూడళ్లలో ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భక్తులకు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని, ప్రశాంతంగా దైవదర్శనం చేసుకొని, తిరుగు ప్రయాణం చేసేంతవరకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమీక్షలలో అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద మహ జాతర నాగోబా జాతర అని, ఈ జాతరను అందరి సమన్వయంతో విజయవంతం చేయాలనీ అన్నారు. ముఖ్యంగా జాతరకు సంబంధించి ప్రతి బస్ కు నాగోబా జాతర నిర్వహించు స్టిక్కర్లను అతికించాలని, నాగోబా జాతర అన్ని జిల్లాలకు తెలిసేలా అన్ని బస్టాండ్ లలో, ఖిఅ బస్ లకు స్టిక్కర్లు వేయాలని తెలిపారు. ముఖ్యంగా జాతర లో హోటల్స్, తినుబండారాలు, తదితర వ్యాపారులు కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఆహారం కలుషితం కాకుండా, నిలువ ఉంచకుండా ఎప్పటికప్పుడు ఏరోజుకారోజు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని ఆహారాభద్రతా కమిటి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.నాగోబా జాతరకు సంబంధించి అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, బారికేడ్లు, పోలీస్ బందోబస్తు, పోలీస్ క్యాంప్ ను ప్రతి ఏడాది లాగే ఏర్పాటు చేయడం జరుగుతుందని, జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా అన్నిచోట్ల ప్రత్యేక పోలీసు బందోబస్తును తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. వారం రోజుల పాటు జరిగే జాతరలో భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## నేడు పీపుల్స్‌ప్లాజాలో మహాహారతి

**హైదరాబాద్,జనవరి25( వెలుతురు):**

ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం రోజున నిర్వహించే భారతమాత మహాహారతిని ఈసారి వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8వ విడత మహాహారతి సందర్భంగా పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. వరుసగా 8వ సారి భారతమాత మహాహారతిని వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆదివారం సాయంత్రం



పీపుల్స్‌ఎజాలో జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొంటారని చెప్పారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## తెలంగాణ పునర్నిర్మాణానికి సహకరించకపోతే

# ద్రోహులుగా మిగిలిపోతారు

కోట్లకు పైగా పెట్టుబడులు తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చారన్నారు. అయితే ఇది జీర్ణించుకోలేని బిజెపి, టిఆర్ఎస్ నేతలు కడుపుబ్బరంతో విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయాలు చేయడంలో తప్పు లేదని, తెలంగాణ అభివృద్ధి కోసం పెట్టుబడులు తీస్తే స్వాగతించాల్సింది పోయి లేనిపోని విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కెసిఆర్ 10 ఏళ్లలో అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. అలాగే పదేళ్లలో కేవలం 25 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు తెచ్చారన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి కేసిఆర్ చేసిన అప్పులను భరిస్తూనే మరోపక్క రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు దావత్ వెళ్లి రెండేళ్లలోనే 2.19లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారన్నారు. పాలమూరు మట్టి బిడ్డగా తనకున్న సంకల్పంతో, మంత్రులు, అధికారుల సహకారంతో పరిశ్రమలు తీసుకువచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగంలో ఉపాధితో పాటు ప్రైవేట్ రంగంలో కూడా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు కూడా శక్తివంచన లేకుండా కష్టపడుతున్నారన్నారు. కానీ బిజెపి నేత కిషన్ రెడ్డి మాత్రం అర్థం పడటం లేని విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. అయ్యా కిషన్ రెడ్డి మీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎన్ని లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయో చెబుతారా అని ప్రశ్నించారు. అలాగే పక్క రాష్ట్రాల కూడా ఎన్ని పెట్టుబడులు వచ్చాయో ఆలోచించుకోవాలన్నారు. కేవలం తెలంగాణకే అన్ని లక్షల కోట్ల పెట్టుబడులు ఎందుకు వచ్చాయో ఆలోచించుకోవాలన్నారు. కేవలం సీఎం రేవంత్కున్న చిత్తశుద్ధి, అంకిత భావం వల్లే వచ్చాయన్నారు. ఆయన ఆయన ఏం చదివాడు.. ఎప్పుడొచ్చాడు అన్నది కాదు బుల్లెట్ దిగిందా లేదా అన్నది ముఖ్యం అని ఎద్దేవ చేశారు. పెయిడ్ సోషల్ మీడియాతో ముఖ్యమంత్రి క్యారెక్టర్ ను, తెలంగాణ ఇమేజ్ ని తగ్గించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇష్టానుసారం వ్యవహరిస్తే క్షమించరని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన కృషిని చూసి కేంద్రమంత్రి కట్టర్ అభినందించారన్నారు. ఆయనను చూసి అయినా బిజెపి నేతలు సిగ్గు తెచ్చుకోవాలన్నారు. తెలంగాణపై సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని, ఈ ప్రాంతం అభివృద్ధి కావడం బిజెపి, టిఆర్ఎస్ కు ఇష్టం లేదని చెప్పారు. చేతనైతే సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని, లేదంటే తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోతారని హెచ్చరించారు.

# రామన్నపేట లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ అవగాహనా సదస్సు

- రామన్నపేట డోన్ బొస్కో హైస్కూల్ లో కార్యక్రమం ఏర్పాటు
- ముఖ్య అతిథులు గా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యామ్ ప్రసాద్
- హాజరైన మండల విద్యాధికారులు జ్యోతి మరియు శ్రీనివాస్ రెడ్డి
- నిర్వహించిన స్కూల్ కరస్పాండెంట్ పిజివి చిట్టీబాబు

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 25**

వాహనదారులు రోడ్డుపై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని భువనగిరి జిల్లా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలోని డోన్ బోస్కో హైస్కూల్ కరస్పాండెంట్ పిజీవి చిట్టిబాబు అధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యామ్ ప్రసాద్, రామన్నపేట మండల విద్యాధికారి జ్యోతి మరియు డిప్యూటీ ఏంఈవో శ్రీనివాస్




రెడ్డి లు హాజరైనారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నెల రోజులుగా నిర్వహిస్తున్న భద్రత వారోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు, వాహనాలు ఎక్కి దిగేటప్పుడు, రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్లేటప్పుడు, సైకిల్ లపై వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులతో పాటు ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, లైసెన్స్ ఉన్నవారు మాత్రమే డ్రైవింగ్ చేయాలని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడిన వారికి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు లైసెన్స్ తో పాటు హెల్మెట్ కూడా తప్పనిసరిగా



ఉపయోగించాలని తెలిపారు 18 సంవత్సరాల నుండి లైసెన్స్ లేనివారు మీసేవ సెంటర్లలో స్లాట్ బుక్ చేసుకొని కార్యాలయాలకు వచ్చి లైసెన్సులు పొందాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ వారోత్సవాలు నెల రోజులు పాటు కొనసాగుతాయని ఈ కార్యక్రమానికి సామాజిక కార్యకర్తలు సంబంధిత డిపార్ట్మెంట్ వారు పాల్గొని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా తోడ్పాటు చేయాలని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం మాసోత్సవా వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి, విద్యార్థులు ర్యాలీగా సుభాష్ సెంటర్ వరకు వెళ్లి మండల కేంద్రంలోని వాహనదారులకు అవగాహన కల్పించే విధంగా విద్యార్థులు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ పి.మల్లయ్య మరియు పోలీస్ సిబ్బంది హాజరైనారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పిఎన్ జనార్ధన రావు, ఇంచార్జిలు హీన, విజయలక్ష్మి, ఎస్డి ఖధీర్, పిఈటి శ్రీకాంత్, బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హెూరా హెూరి పోరు... కబడ్డీ ఆటల జోరు

**వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 26**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గత నాలుగు రోజులుగా న్యాయవాదులు కోర్టు సిబ్బంది వివిధ రకాల ఆటల పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. మొత్తం నాలుగు టీమ్ లను ఎన్నుకున్నారు. కెప్టెన్లుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి లింగయ్య, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాకి రామిరెడ్డి, సూర్యాపేట బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ సెక్రెటరీ జీలకర్ర చంద్రమౌళి లు వ్యవహరించారు. మొదటగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాకి రామ్ రెడ్డి జట్ల మధ్య జరిగిన కబడ్డీ పోరులో నాతి సవిందర్ కబడ్డీ టీం విజేతగా నిలిచింది. అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి లింగయ్య, స్పోర్ట్స్ సెక్రటరీ జిలకర చంద్రమౌళి జట్ల మధ్య జరిగిన పోరులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి లింగయ్య టీం విజేతగా నిలిచింది. తదుపరి ఫైనల్ మ్యాచ్ లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్, స్పోర్ట్స్ సెక్రెటరీ జీలకర్ర

**ప్రథమ విజేతగా నిలిచిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్ కబడ్డీ టీం**



చంద్రమౌళి కబడ్డీ జట్ల మధ్య ఆద్యంతం ఆసక్తికరంగా.... ఆశ్చర్యకరంగా.... అభిమాన వీక్షకులను ఆనందపరుస్తూ... రసవత్తరంగా.... వినూత్నంగా... విభిన్నంగా... వివేకంతో... విచక్షణతో...విలక్షణంగా... వివరణాత్మకంగా.... విన్నవిభిన్న శైలితో జరిగిన హెూరాహెూరి పోరులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్ టీం జయభేరి మోగించి ఫస్ట్ ప్రైజ్ ఎగరేసుకుపోయింది. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్ కబడ్డీ టీం లో ప్రొఫెషనల్ ప్లేయర్ మాతంగి గోపి, సీనియర్ ప్లేయర్ బత్తిని వెంకటేశ్వర్లు ప్రతిభ చూపటంతో పాటు టీ మొత్తం కూడా ఆల్ రౌండ్ ప్రతిభ కనబరిచి రైడింగ్... క్యాచింగ్ అంశాల్లో మెరవడంతో టీం ప్రథమ స్థానంతో మురిసింది. కబడ్డీలో రెండవ స్థానాన్ని బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ సెక్రెటరీ జీలకర చంద్రమౌళి కబడ్డీ టీం గెలుచుకుంది. మొత్తానికి ఉల్లాసంగా ..ఉత్సాహంగా... ఆనందోత్సవాల మధ్య... ఒక స్నృహృద్భావ వాతావరణంలో కబడ్డీ పోటీలు శాంతియుతంగా నిర్వహించుకోవడం ముదావహం.. శుభ సూచకం ..శుభకరం...!



# సంక్షేమ పథకాల అమలుకు పండుగ తలపించేలా ఏర్పాట్లు

- అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్

**వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 26**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుండి శ్రీకారం చుట్టడం జరుగుతోందని కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ తెలిపారు .ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి,4- సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని పండుగ వాతావరణాన్ని తలపించేలా అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ సమావేశ మందిరం నుండి కలెక్టర్ వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ప్రజాప్రతినిధులను గ్రామంలోని ప్రముఖులను ఆహ్వానించాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని




కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

గ్రామాలకు వెళ్ళడానికి ముందే ఆయా పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జాబితాలో నూటికి నూరు శాతం అర్హులు మాత్రమే ఉండేలా సరి చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు ఉండకూడదని అన్నారు. ప్రజాపాలన గ్రామ సభల సంధర్భంగా వచ్చిన దరఖాస్తులను సైతం పరిశీలించి, ఆయా పథకాల కింద అర్హుల పేర్లను జాబితాలో చేర్చాలని, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలోనే వారికి కూడా పథకాల మంజూరీకి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా తప్పనిసరి లబ్ది చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు.

వేబేక్స్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, డి ఆర్ డి ఓ వివి అప్పారావు, సిపిఓ కిషన్, డిటిడిఓ శంకర్, డిఇఓ అశోక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, డిపిఓ నారాయణరెడ్డి, డీఎస్ఓ రాజేశ్వరరావు, ఏవో సుదర్శన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ పరేడ్ ను పరిశీలించిన ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్.

**వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 26**

గణతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాట్లను పరిశీలించి గణతంత్ర దినోత్సవ పరేడ్ ప్రాక్టీస్ ను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ పరిశీలించారు. సిబ్బందికి సూచనలు చేసినారు. వేడుకలకు వచ్చే పౌరులకు ఎలాంటి అవసరం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ కమాండర్ గా RI నారాయణ రాజు వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమం నందు ఎస్పీ వెంట అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, AR DSP నరసింహ చారి, RI నరసింహ, పరేడ్ సిబ్బంది ఉన్నారు.



# ఉత్తటూరు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మేడి రాజు

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 25**



ఉపాధ్యక్షులుగా మేడి గణేష్, కొత్త సిద్ధార్థ ప్రధాన కార్యదర్శిగా మేడి విగ్నేష్ లు ఎంపిక కావడం జరిగింది. శుక్రవారం రోజున జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్య .మండల ఇంచార్జ్ నల్ల స్వామి. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ నోముల చిరంజీవి సీనియర్ నాయకులు మారన్న కందాల దేవేందర్ పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కమిటీ ఎమ్మార్పీఎస్ మండల సలహాదారులు కోళ్ల కిషన్ మేడి నర్సింహా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమ%శీ%లో సాయిరాం, సిద్దు, రోహిత్, అజయ్, నితిన్, ఉపేందేర్, శివ, అనిల్, మాత్యగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగ గా గుర్తించాలి

**- డాక్టర్ రామ్మూర్తి యాదవ్**



**వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 26**

దురాజపల్లి పెద్దగట్టు లింగామంతుల జాతరను రాష్ట్ర పండుగ గా గుర్తించాలని శ్రీ కృష్ణ ట్రస్ట్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 20 కోట్లు కేటాయించాలని కోరారు. లక్షల మంది భక్తులు వచ్చే జాతరను విస్మరించవద్దన్ని పేర్కొన్నారు. కులాల మతాలకు అతీతంగా భక్తులు వచ్చే విషయాన్నీ ప్రభుత్వం గుర్తించి నిదులు కేటాయించాలా తెలిపారు. జాతర కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావాలని కోరారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాంరెడ్డి దామోదర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గొడ్డెటి సైదులు యాదవ్,సుంకర బోయిన శ్రీనివాస్ యాదవ్, మర్యాద సైదులు యాదవ్, వజ్జా వీరయ్య యాదవ్, వీరబోయిన లింగయ్య యాదవ్, సుంకర బోయిన వెంకన్న యాదవ్,కంచుగట్ల శ్రీనివాస్ యాదవ్, బడుగుల సైదులు యాదవ్, బోయిని సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది...

- అర్హులైన క్రీడాకారులకు రాష్ట్ర జాతీయ స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



**కూకట్ పల్లి జనవరి 25 వెలుతురు:**

క్రీడాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కేపీ హెచ్ బీ కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ లోని రమ్య మైదానంలో నిర్వహించిన తెలంగాణ ముఖ్యమంత్రి వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యం శ్రీరంగం హాజరై సంగారెడ్డి టీం, ఎస్ ఏ టి టీంలకు టాస్ వేసి శనివారం టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా, ప్రజా పాలనా విజయోత్సవంలో భాగ%శీ%గా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అర్హులైన క్రీడాకారులకు రాష్ట్ర జాతీయ స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గతంలో మాదిరి కాకుండా క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పలుమార్గాలు అన్వేషిస్తుందని తెలిపారు. అద్భుత స్పందన క్రీడాకారుల నుండి ఆటలాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వచ్చిందని తెలిపారు. గెలిచిన వారు గెలుపును నిలుపుకోవాలని, ఓడిన వారు గెలుపు కోసం పోరాడాలని అన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చూపాలని తెలిపారు. సికింద్రాబాద్ ఆర్మీ టీం, వైజాగ్ ఆంధ్రప్రదేశ్ టీం మధ్య జరిగిన పోటీని ప్రజలు ఆసక్తిగా తిలకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ అధ్యక్షురాళ్లు పొన్నం రజిత, జోజమ్మ, అరవింద్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ ఫణింద్ర, సీనియర్ నాయకులు సంజీవ్ రావు, మేకల మైకేల్, రేష్మా, గిడుగు అప్పారావు, పిడికిడి గోపాల్ చౌదరి, మహేష్ గౌడ్, శ్రీధర్, రాము, కార్యకర్తలు, క్రీడాకారులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యంలో ఓటు ఒక ఆయుధం



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 25 :**
నారాయణఖేడ్ మండలంలో ప్రజాస్వామ్యంలో ఓటు ఒక ఆయుధమని బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ శ్రీను అన్నారు. శనివారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓటు యొక్క ప్రాముఖ్యతను స్టూడెంట్స్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు ఓటు హక్కు ఉపయోగించుకుని శక్తివంతమైన భారతాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో టీచర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# భావి తరాలకు స్ఫూర్తి మన డా.బిఆర్ అంబేద్కర్ గారు

- దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డా.బిఆర్ అంబేద్కర్ గారు
- బక్క వెంకటేష్ గౌడ్ మనోహరబాద్ మండల అధ్యక్షులు





**మనోహరబాద్ మండలం వెలుతురు జనవరి 25:**
శనివారం రోజున భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కూచారం గ్రామంలో సంవిధన్ గౌరవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కస్తూర్బ గురుకుల పాఠశాల విద్యార్థుల తో మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ భారత రాజ్యాంగం అంబేద్కర్ గారిని గౌరవిస్తూ మాట్లాడారు...... డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుంది.దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ గారు కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారు అని వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేంద్ర చారి గారు, మాజీ సర్పంచ్ ఐలయ్య గారు, నాయకులు నర్సింలు ముదిరాజ్ గారు, కొత్తూరి మల్లేష్ గారు, సత్యనారాయణ గారు, రమేష్,మొద్దు యాదగిరి, మంచి గిరీష్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావు గారికి లీఫ్ ఆర్ట్ బహుకరణ



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 25 :**
నారాయణఖేడ్ కు చెందిన ప్రముఖ చిత్రకారుడు గుండు శివకుమార్ శనివారం మెదక్ ఎంపీ రఘునందన్ రావును హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రావి ఆకుపై వేసిన ఎంపీ చిత్రం ఫోటో ఫ్రేమ్ ను లీఫ్ ఆర్టిస్ట్ బహుకరించారు. ఈరోజు ఓటరు దినోత్సవం, రేపటి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపురం జగన్ ,శివ లీఫ్ ఆర్టిస్ట్ , శ్రీను ,హన్మాండ్లు, విక్రమ్,నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సి ఓటర్ నమోదుపై యువకులకు అవగాహనా...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 25:**
రానున్న కరీంనగర్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానాలకు జరుగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బీజేపీ పట్టణ 2 శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని చిన్న హైదరాబాద్ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సి ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా యువకులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ 2 బీజేపీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పూలసంతోష్, ప్రవీణ్, టేకూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

- విద్యార్థులు చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి...
- విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజేస్తూ ఉండాలి...
- సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 25:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక కృష్ణవేణి పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును



సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమంలో జాతీయ ఓటర్ల దినోత్సవం, సైబర్ క్రైమ్, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజేస్తూ ఉండాలని సూచించారు. ఏ సమా చారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, వైస్ ప్రెసిడెంట్ మానెన్న, న్యాయవాదులు సోమశేఖర్, విజయ్ కుమార్, రుద్రయ్య స్వామి, రాఘవేంద్ర నాయక్, రామకృష్ణ జోషి, బుజ్జమ్మ, లావణ్య, నాజియా ఫిరదోజ్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, పాఠశాల, కళాశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో ప్రతి బూత్ లో జాతీయ జెండ ఎగురవేస్తాం

- బిజెపి న్యాల్కల్ మండల అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్..



**జహీరాబాద్ వెలుతురు జనవరి 25:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలంలోని గంగ్వార్ చౌరస్త వద్ద భారతీయ జనత పార్టీ న్యాల్కల్ మండల అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి పిలుపుమేరకు సంగారెడ్డి బిజెపి రథసారధి గోదావరి అంజిరెడ్డి సూచన మేరకు "సంవిధాన్ గౌరవ్ అభియాన్" కార్యక్రమాల సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు, రాజ్యాంగం పట్ల బిజెపి నిబద్ధతను యువతలో మార్పు కోసం జనవరి 26న గణతంత్ర్య దినోత్సవం జరుపుకోవడం మరియు భారత రాజ్యాంగంలోని ప్రవేశిక మరియు ఆదేశిక సూత్రాలను చదివి వినిపించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలంలో ఉన్నటువంటి అన్ని బూత్ లలో నిర్వహిస్తామన్నారు. కావున మండలంలో ఆయా గ్రామాల బూత్ లలో పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంజోల్ గ్రామంలో ఆలుగడ్డ పంటలపై క్షేత్ర దినోత్సవం



**జహీరాబాద్ వెలుతురు జనవరి 25:**
జహీరాబాద్ మండలము రంజోల్ గ్రామములో ఏరువాక కేంద్రం ( DAATTC) సంగుపేట్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ విస్తరణ అధికారి రంజోల్ ఆధ్వర్యంలో ఆలుగడ్డ పంటపై క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు వ్యవసాయ పంటలైన ఆలుగడ్డ , పుచ్చకాయ, శనగ పంటలను పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సమన్వయకర్త ( కో ఆర్డినేటర్) శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ ప్రస్తుతం ఆలుగడ్డ పంటలో చేపట్టాల్సిన కోత అనంతర జాగ్రత్తలు వివరించారు. ముఖ్యంగా శనగ పంటలో శనగపచ్చ పురుగు గమనించడం జరిగింది. నివారణకు లీటర్ నీటికి క్లోరంత్రినిలిప్రోల్ 0.3 మీ. లీ పిచికారి చేయాలి అని తెలిపారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత మాట్లాడుతూ ఉద్యాన పంటలలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు, పుచ్చకాయ పంటలో సస్య రక్షణ చర్యలు రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్,ఏరువాక కేంద్రం (DAATTC) YP 1 శ్రీకాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**కొల్చారం, వెలుతురు న్యూస్ జనవరి 25:**
ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కొల్చారం తహసిల్దార్ గఫర్ మియా పిలుపునిచ్చారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కొల్చారంలో తహసిల్దార్ గఫర్ మియా ఆధ్వర్యంలో అధికారులు విద్యార్థులతో కలిసి శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ ఆవరణలో గాంధీజీ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గఫర్ మియా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, జాతీయ మత లింగ వయోభేదం లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంఈఓ సత్యనారాయణ, ఎస్ఐ గౌస్, ఆర్ ఐ ప్రభాకర్, ఏపీవో మహిపాల్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ అంజయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి ని అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 25:**
సంగారెడ్డి జిల్లాలోని ఝరసంఘం మండలం మచ్నూర్ గ్రామానికి చెందిన నుల్క దేవమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓసీ మంజూరు చేయించారు. ఈ మేరకు శనివారం నుల్క దేవమ్మ కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే మాణిక్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ ఓ సీ మంజూరు పత్రాన్ని మంజూరు చేయించిన ఎమ్మెల్యే మాణిక్ రావు కు, మండల పార్టీ బిఆర్ఎస్ నాయకులకు లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం సందర్బంగా ఫైర్ సేఫ్టీపై అవగాహన

- పాల్గొన్న సదాశివపేట ఫైర్ స్టేషన్ అధికారి భిక్షపతి...




**జహీరాబాద్ వెలుతురు జనవరి 25:**
36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా అగ్ని ప్రమాదాలపై డెక్కన్ టోల్ ప్లాజా, కంకోల్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంట గ్యాస్ సిలిండర్ పేలుళ్లు, విద్యుత్, పెట్రోలు మరియు డీజిల్ వల్ల సంభవించే మంటలు సహా వివిధ రకాల మంటలను సంభవించినప్పుడు పాటించవలసిన పద్ధతులను ప్రత్యక్ష ప్రదర్శనలు చేసి అవగాహనా కల్పించారు. అదేవిదంగా రోడ్డు ప్రమాద బాధితులకు సిపిఆర్ ని అందించడం, ప్రాణాలను రక్షించే పద్ధతులపై ప్రజలకు అవగాహనా అందించారు. భద్రతా సంసిద్ధత మరియు అత్యవసర సమయంలో సత్వర ప్రతిస్పందన యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట ఫైర్ స్టేషన్ అధికారి భిక్షపతి తన బృందంతో పాటు డెక్కన్ టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వం ప్రజలను గందరగోళానికి, గురి చేయకుండి..

- రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ రైతు భరోసా పథకాల అమలు విషయంలో స్పష్టత ఇవ్వాలి.
- సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ డిమాండ్

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 25**



ప్రభుత్వం తాము అమలు చేయాలనుకుంటున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ రైతు భరోసా, ఫించన్ల విషయంలో స్పష్టమైన వైకిరి తెలియజేయాలని, పై పథకాల అమలు ఏవిధంగా చేయాలనుకుంటున్నారు, ఎప్పుడు చేయాలనుకుంటున్నారు, 15 రోజులు ఇంటింటికి వెళ్ళి సర్వే నిర్వహించినా కూడా అధికారులకు, ప్రభుత్వానికి పేదలెవరో, రేషన్ కార్డు ఉన్నవారెవరో, లేనివారెవరో తెలియలేదా, రైతు భరోసా ఎవరికి వర్తిస్తదో, వర్తించదో తెలియదా, ఇందిరమ్మ రైతు భరోసా లిస్టులో నిజమైన లబ్ధిదారుల పేర్లు ఇవ్వకుండ కూలీ చేయని వారి పేర్లు ఇచ్చారని, రేషన్ కార్డు లిస్టులో అసలు కార్డు లేని వారి పేర్లు ఇవ్వలేదని, కార్డు ఉండి పిల్లల పేర్లు ఎక్కియ్యని పేర్లు ఇవ్వలేదని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో మరీ అన్యాయంగ అసలు ఇళ్లు లేని వారి పేరు కాకుండా ఇళ్ళు ఉన్నవారి పేర్లే ఇచ్చి ప్రజలను గందరగోళానికి గురి చేయోద్దని, అసలు ప్రభుత్వం సర్వే చేసిన తర్వాత కూడా ఒక స్పష్టమైన నిర్ణయానికి రాకపోవడం ఏమిటని, కొంచెం సమయం తీసుకున్నా పర్లేదుగాని , ప్రభుత్వ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేకూరేలా చేసి ప్రజల భయాందోళలను పోగొట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు, లేని యెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిజమైన లబ్ధిదారులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## సీపీఎం పార్టీ జెండా ఆవిష్కరించిన సిపిఎం పార్టీ నగర్ కార్యదర్శి ఎం వెంకటేష్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:**
శనివారం రోజున సిపిఎం పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభల సందర్భంగా అంబర్పేట జోన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ. ఈ జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ నగర్ కార్యదర్శి ఎం వెంకటేష్ జండా ఆవిష్కరణ చేసిన తర్వాత వెంకటేష్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సిపిఎం పార్టీ నాలుగో రాష్ట్ర మహాసభలు సంగారెడ్డిలో జరుగుతున్న సందర్భంగా గత మూడు సంవత్సరాల కాలంలో సిపిఎం పార్టీ చేసిన పోరాటాలు ఆందోళనలు కార్యక్రమాలు సమీక్ష చేసుకొని భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకొని ప్రభుత్వ విధానాలపై పోరాడి పేద ప్రజలందరీ పక్షాన పోరాటం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తుందని, ప్రజా సమస్యలపై మునుముందు అనేక పోరాటం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటుతున్న ఇచ్చిన 6 గ్యారంటీలు మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు మినహాయించి ఏ ఒక్క హామీ కూడా అమలు కావట్లేదని 200 యూనిట్ల ఉచిత కరెంటు గానీ, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ గాని, 4000 పెన్షన్ గాని ఇందిరమ్మ ఇండ్లు గాని, రైతు భరోసా గాని రైతు భీమా గాని విద్యార్థులకు స్కాలర్షిప్ కానీ ఇంటర్ డిగ్రీ మహిళా విద్యార్థులకు స్కూటర్లు గాని ఏ ఒక్కటి అమలు చేయబోగా నామిక ప్రదర్శిస్తూ ఆర్గారింట్లో పూర్తిగా అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం మహాసభలలో చర్చించి ప్రజలను ఏకం చేసి ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ , అంబర్పేట జోన్ కమిటీ సభ్యులు జి రాములు, సుబ్బారావు, సోమన్న, షబానా, నాయకులు నిరంజన్, మోహన్, నాగేందర్, ఏసు, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి విజ్ఞాన గని స్వామి వివేకానంద




**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:**
శనివారం రోజున త్యాగరాయ గానసభలో తెలుగు భాషా చైతన్య సమితి, శ్రీ త్యాగరాయ గాన సభ, కుసుమ ధర్మన్న కళా పీఠం సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సభ అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు భాషా చైతన్య సమితి రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ వివేకానంద స్వామిని యువకులు ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని అన్నారు అమెరికాలో చికాగోలో మాట్లాడుతూ ఐదు నిమిషాలు ఇచ్చిన సమయాన్ని 40 నిమిషాల వరకు ప్రసంగం సాగించారు ఆయన ఉపన్యాసం అక్కడ ఉన్న ప్రజలందరినీ మంత్రముగ్ధం చేసిందని వెంకట్ రెడ్డి అన్నారు 39 సంవత్సరాలకే మరణించడం బాధాకరం విషయం ఆయన ఇంకో పది ఇరవై సంవత్సరాలు బ్రతికి ఉంటే భారతదేశ ఇంకో వైభవంగా ఉండేదని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రముఖ కవి విమర్శకులు రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ యువకులు వివేకానందుని ఆలోచనలు మార్గంలో నడవాలని ఈ యొక్క సూక్తులను వారి యొక్క రచనలను యువతరం అర్థం చేసుకొని ముందుకు పోవాలని అన్నారు విశిష్ట అతిథిగా హాజరైన రామదాసు తెజావత్ మాట్లాడుతూ వివేకానంద స్వామి విజ్ఞాన గని యువతరం నవతరం అందరూ ఆచరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గంట మనోహర్ రెడ్డి, పాలడుగు సరోజినీ దేవి, నక్క శ్రీనివాస్ యాదవ్, డాక్టర్ అర్ధ చంద్ర ప్రకాష్ రెడ్డి, గజవల్లి సత్యనారాయణ స్వామి సభకు ముందుగా కవి సమ్మేళనం నిర్వాహన డాక్టర్ రాధాకుసుమ చెయ్యగా సభ నిర్వహణ మొత్తం తెలుగు భాషా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు బడే సాబ్ కొనసాగించారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## - మంత్రి పొన్నం ప్రభాకర్

( రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 25:**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో పలు మున్సిపాలిటీలు ,మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు, ఆర్ కే పురం డివిజన్ లో 42.81 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేశారు.మీర్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 3.87 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేశారు,బడంగ్ పెట్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో 75 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేశారు, జల్ పల్లి మున్సిపాలిటీ లో 65 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేశారు, తుక్కుగూడ మున్సిపాలిటీ లో 7.10 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేశారు,మహేశ్వరం మండలం లో 1.97 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేశారు ,కందుకూరు మండలంలో 1.65 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేశారు,ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో శాసన సభ ఇన్చార్జి కేఎల్ఆర్ నాయకత్వంలో 10 కోట్ల రూపాయల అభివృద్ది పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు,ఆర్కే పురం లో రెండు కమిటీ హాల్ లకు శంఖు స్థాపన చేసుకోవడం జరిగింది. ఇతర మున్సిపాలిటీ లలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేసుకున్నామనీ మంత్రి ప్రభాకర్ తెలిపారు,8 నెలల కాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను అదేశిస్తున్నామని మంత్రి తెలిపారు,ప్రజలు మార్పు కోరుకున్నట్టు ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు,గత 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డులు మంజూరు చేస్తుందన్నారు,ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తుంది.సర్వే ప్రకారం ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుంది,అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ వస్తాయి.ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు,10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వానివారు డబుల్ బెడ్ రూం పేరుతో మోసం చేసిన వారు మాట్లాడుతున్నారని మంత్రి విమర్శించారు,పార్టీలకు అతీతంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని ప్రజల అభిప్రాయాన్ని తీసుకుంటాం. ప్రతిపక్షాలు మంచి సలహాలు ఇచ్చిన తీసుకుంటామని మంత్రి ప్రభాకర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు ,తదితరులు పాల్గొన్నారు,

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు - 2025

- "ప్రాణం విలువ తెలుసుకో.. పోతే మళ్లీ రాదు"
- సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్, భద్రాచలం

**భద్రాచలం వెలుతురు జనవరి 25:**
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా భద్రాచలం





ఆర్టీఏ యూనిట్ కార్యాలయం ఆవరణలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య లెర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన దరఖాస్తుదారులకు మరియు వివిధ వాహనాల డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, అజాగ్రత్త, నిర్లక్ష్యం, అతివేగం వంటి కారణాలతో వాహనదారులు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒకరి నిర్లక్ష్యంతోనే చాలా మంది ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరూ "ప్రాణం విలువ తెలుసుకో.. పోతే మళ్లీ రాదు" అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు కచ్చితంగా నియమాలు పాటిస్తూ, కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, భద్రంగా ప్రయాణం చేయాలి అని డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు. ద్విచక్ర వాహనం మీద ప్రయాణం చేయువారు హెల్మెట్, కార్లు ప్రయాణం చేయువారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించి.. తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచనలు చేశారు అనంతరం వెంకట పుల్లయ్య రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రవి,డ్రైవర్లు పాల్గొన్నారు.

# ధనలక్ష్మి గౌడ్ కి గౌరవ డాక్టరేట్ ప్రదానం







**దేవరకొండ వెలుతురు జనవరి 25:**
తాటికోల్ తాజా మాజీ సర్పంచ్ , సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి గౌడ్ సేవలను కెనడాకు చెందిన బ్రోమిటోన్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం గుర్తించి కర్ణాటకలోని బెంగళూర్ పట్టణంలో శనివారం గౌరవ డాక్టరేట్ అందజేసింది. విశ్వవిద్యాలయ ఇంచార్జి ప్రతినిధులు, రిటైర్డ్ ఐ ఆర్ ఎస్ అధికారి శివప్ప , సురేష్ గుప్తాలు రవీందర్ గౌడ్ కి పట్టాని అందజేశారు. నల్గొండ జిల్లా దేవరకొండ మండలం తాటికోల్ అభివృద్ధి, పేదలకు సాయం , విద్యార్థులకు చేయూత , వృద్దులకు ఆసరా తదితర అంశాలను పరిశీలించారు.ద

గ్రామంలో కల్పించిన కనీస వసతులు, రోడ్డు అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సహాయసహకారాలపై విశ్లేషించారు గ్రామా అభివృద్ధితోపాటు సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా చేసిన పనులను తెలుసుకున్నారు. దీంతో ధనలక్ష్మి గౌడ్ కి గౌరవ డాక్టరేట్ అందించాలని ఎంపిక చేశారు. సమాజ అభివృద్ధికి సహకరించిన ధనలక్ష్మి గౌడ్ పనితీరు అభినందనీయమని అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా డా. ధనలక్ష్మి గౌడ్ మాట్లాడుతూ అవార్డులు ఆభరణం కాదని మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. ఈ అవార్డు అందించినందుకు విశ్వవిద్యాలయ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తోటివారికి సాయమందించడమే తన లక్ష్యమన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని అన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల గంజ్ భువనగిరి నందు జాతీయ ఓటరు దినోత్సవం







**భువనగిరి వెలుతురు జనవరి 25:**
తేదీ 25 -01- 2025 శనివారం నాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల గంజి భువనగిరి నందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికలు ఎలా నిర్వహించబడతాయో విద్యార్థిని విద్యార్థులతో సోషల్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో బ్యాలెట్ పేపర్ ఉపయోగం, ఎన్నికల నిర్వహణ ఎలా ఉంటుందో విద్యార్థులు ప్రత్యక్షంగా అనుభవపూర్వకంగా అవగాహన చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. ప్రభాకర్, విజయశ్రీ, వెంకటరమణ, ఉపేంద్ర, మల్లేష్, ఉమా, రామలింగయ్య, సంతోష్ , సుధాకర్, కృష్ణయ్య, శ్రవణ్,వాణి, రాము , శర్మ మరియు ఆదిలక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**వెలుతురు, తుక్కుగూడ 25, జనవరి :**
తుక్కుగూడ మున్సి పాలిటీలోని దేవేంద్ర ప్రజాపవన్ బీసీ కమ్యూనిటీ హాల్, పలు అభి వృద్ధి కార్యక్రమాలను ప్రారంభించ డానికి రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాక ర్ హాజరై ప్రారంభించారు. అనంత రం ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల శ్రేయస్సును కోరుకుంటుందని అ న్నారు. ఈ కార్యక్రమంలో తుక్కు గూడ మున్సిపాలిటీ చైర్మన్ బరిగేల హేమలత రాజు గౌడ్, కమిషనర్ వాణి రెడ్డి, బిజెపి కౌన్సిలర్స్ ఎరుక ల శివకుమార్ గౌడ్, కొప్పుల పద్మ శివయ్య గౌడ్, బాకీ విలాస్, జాపాల భవన సుధాకర్, రాజమోనిరాజు ముదిరాజ్, గ్రామ ప్రజలు నాయకు లు పాల్గొన్నా రు.

## రావిరాలలో లక్ష డబ్బులు వెయ్యి గొంతుల ర్యాలీ



**వెలుతురు, తుక్కుగూడ 25, జనవరి:**
'లక్ష డప్పులు వెయ్యి గొంతుల' చ లో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలో దండోరా కళా ప్రదర్శన యాత్ర నిర్వ హించారు. రావిరాల అంబేద్కర్ జగజీవన్ రావు విగ్రహాల వద్ద కళా కారులు ర్యాలీని ఉద్దేశించి మా ట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం లో రావుగల బాబు మాదిగ ఎంఎస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, యం గ్ పవర్ యువజ న సంఘం అంబే ద్కర్ యువజన సంఘం సభ్యులు యువకులు పా ల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వెలుతురు జనవరి 25:**
15 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టరు ఉద్యోగులందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. డిఆర్ డిఎ ఆధ్వర్యంలో 15 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు, విద్యార్థులు, యువకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఇప్పుడు ప్రతి ఏడాదికి నాలుగు సార్లు ఓటరుగా నమోదుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఓటరుగా నమోదుకు సమీపంలోని పోలింగ్ కేంద్రానికి వెళ్లి బిఎల్ఓలను సంప్రదించి ఓటరు నమోదుకు ఫామ్ – 6 తో పాటు, ఫామ్ – 6బి ద్వారా ఓటర్ గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోని, ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని మంచి ప్రజా ప్రతినిధులను ఎన్నుకున్నట్లయితే మన నియోజకవర్గాన్ని, జిల్లాను, రాష్ట్రాన్ని చక్కగా అభివృద్ధి పరచుకోగలుగుతామన్నారు . ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా భూసేకరణ అధికారి శంకర్ కుమార్, డిఆర్ డిఓ సంబశివరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఓటు హక్కు పై నిర్వహించిన రంగోలీ పోటీలలో పాల్గొన్న విజేతలకు, స్వీప్ కార్యక్రమాలను బాగా ప్రచారం చేసిన టిఎస్ఎస్ కళాకారులకు జిల్లా అదనపు కలెక్టరు సర్టిఫికెట్లు, మెమెంటోలను ప్రధానం చేసారు.



## రన్ ఫర్ ఎడ్యుకేషన్ 2026 ప్రారంభించిన ఇష్ట సొసైటీ మరియు ఏవి సొల్యూషన్





**హైదరాబాద్ వెలుతురు జనవరి 25:**
ఇష్ట సొసైటీ మరియు ఏవి సొల్యూషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో వరల్డ్ ఎడ్యుకేషన్ డే2025 ప్రారంభించారు తెలంగాణ రాష్ట్రంలో మరియు తమిళనాడు రాష్ట్రాలలో వరల్డ్ ఎడ్యుకేషన్ డే 2025 సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రత్న భాగస్వామ్యంతో వి హిల్ ది ఎర్త్ పథకం కింద ఫర్ ఎడ్యుకేషన్ చాలా ఘనంగా ప్రారంభమైంది ఈ కార్యక్రమాన్ని ఇష్ట సొసైటీ చైర్మన్ అచ్యుతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఎడ్యుకేషన్ ఫెలోషిప్ మరియు స్కాలర్షిప్ టెస్ట్ 2025 ప్రారంభించి 2026 జనవరిలో ముగిస్తుంది ఈ పథకం విద్యారంగంలో నూతన మార్పుల కోసం ఒక అడుగు ముందుకు పడిందని వక్తలు అన్నారు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఎడ్యుకేషన్ ఫెలోషిప్ గుర్తించి వారిని మార్గదర్శకంలో విద్యారంగాన్ని అభివృద్ధి పరచడం విద్యా ప్రాక్టికల్ పరిష్కారాలకు మెళుకువలు సృష్టించడం భారతదేశం 2047 విజన్ ఈ కార్యక్రమంలో వక్తలు సంస్థలు మరి ఎక్కువగా భాగస్వామ్యం అయ్యి దీని అభివృద్ధి పరచడమే ముఖ్య ఉద్దేశం 2026 కల్లా 120 మందిని ఎంపిక చేసి వారికి విద్య ఫెలోషిప్ గుర్తించి విద్యార్థినీ విద్యార్థులకు సామాజిక మార్పు రావాలని ఈ కార్యక్రమంలో వక్తలు కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మధుకర్ రన్ ఫర్ ప్రెసిడెంట్, శివరాత్రి యాదగిరి ట్రస్మా చైర్మన్, భాస్కర్ రెడ్డి, ప్రజ్ఞ రాజు, రాఘవరెడ్డి పి బడే సాబ్ తదితరులు పాల్గొని సభను విజయవంతం చేశారు



**కొత్తగా భూముల పాసు పుస్తకాలు పొందిన రైతులు ( గతంలో రైతుబంధు రానివారు ) వెంటనే తమ భూమి పాసు పుస్తకం , బ్యాంకు పాస్ బుక్ , ఆధార్ కార్డు జిరాక్సు పత్రాలతో మన వ్యవసాయ అధికారులకు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి ఉక్కుల అశోక్.**

ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 25:






# స్కూలు ఆవరణలో కండోమ్స్

- ఆవరణ శుభ్రం చేస్తుండగా బయటపడ్డ వైనం

జగిత్యాల,జనవరి25(వెలుతురు):



బడిని గుడిలా భావిస్తారు. గుడిని ఎంత పవిత్రంగా ఉంచుకుంటామో.. బడిని కూడా అంతే పవిత్రంగా ఉంచుకోవాలి. కానీ ఈ పాఠశాల మాత్రం అపవిత్రంగా మారింది. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. పాఠశాల ఆవరణలో పలు చోట్ల కండోమ్ ప్యాకెట్లు ప్రత్యక్షమయ్యాయి. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల సీఎస్ఐ బాలికల ఉన్నత పాఠశాలను శుభ్రం చేయించేందుకు ఉపాధ్యాయులు సిద్ధమయ్యారు. అది కూడా అటెండర్లతో కాకుండా.. విద్యార్థినుల చేత శుభ్రం చేయించారు. స్కూల్ ఆవరణలో ఉన్న చెత్తను అమ్మాయిలు ఊడ్చుతుండగా.. వారి కంట కండోమ్ ప్యాకెట్లు కనిపించాయి. ఆందోళనకు గురైన విద్యార్థినులు ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లారు. కానీ టీచర్లు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా మాట్లాడారు. ఈ విషయం మీడియా ప్రతినిధులకు, విద్యార్థినుల తల్లిదండ్రులకు తెలిసింది. దీంతో పాఠశాల హెడ్‌మాస్టర్ సీఎస్ఐ చర్చ సెక్రటరిని ప్రశ్నించగా.. సమాజంలో ఇదంతా సహజమేనని, దానికి మేం ఏం చేయాలని నిర్లక్ష్యంగా మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలకు తాము కాపలా ఉండాలా అంటూ ఉపాధ్యాయుల నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు. దీనిపై డీఈవో రాములును వివరణ కోరగా వెంటనే ఎంఈఓను పంపించి వివరాలు సేకరించి వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

# నియోజకవర్గంలో రోడ్డు నెట్వర్క్ అభివృద్ధిలో ప్రమాదపు మూలమలుపులు లేకుండా భూమిని సేకరించాలి

- అభివృద్ధి చేసే రోడ్డు నెట్వర్క్ శాశ్వతంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి
- ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు
- మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో సర్వేనెంబర్ 10, 45, 78, 359 భూముల పరిశీలన
- నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల రక్షనే ప్రధానం
- రెవిన్యూ అధికారులతో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు వెలుతురు జనవరి 25:



మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్మించే కొత్త రోడ్లలో ప్రమాదపు మూలమలుపులు లేకుండా చూడాలని, మూలమలకుల వద్ద భూమి అవసరమైతే సేకరించాలని ప్రవీణాధికారులకు సూచించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో భద్రతతో కూడిన నాణ్యమైన రోడ్డు నెట్వర్క్ రూపొందించడానికి అవసరమైతే భూమిని సేకరించాలన్నారు... అనంతరం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డీవో ఎమ్మార్వో తో కలిసి ప్రభుత్వ భూములను పరిశీలించారు...మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ భూమి ప్రజా అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని, అందరి ప్రయోజనాలకు ఉపయోగపడే ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేసుకుంటూ వెళ్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను రికవరీ చేయాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఎమ్మార్వో నరేందర్ లను ఆదేశించారు... నియోజకవర్గ కేంద్రంలోని 78, 359 సర్వే నెంబర్లలో వున్న భూమిని రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు.... ఎంత ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది, ఎంత మిగిలి ఉంది, కబ్జాకు గురైన భూమిని రికవరీ చేసి ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ శాఖల భవనాల నిర్మాణాలన్నీ ఒకే చోట ఉండేలా నిర్మించుకోవడానికి ప్రభుత్వ భూమి అవసరం అన్నారు.. అనంతరం సర్వేనెంబర్ 359 ని పరిశీలించి కబ్జా అయిన భూమిని రికవరీ చేయాలని ఆర్డీవో ని ఆదేశించారు... ఈ సర్వే నెంబర్ లలో ఉన్న భూములపై సర్వే చేయించి కబ్జాకు గురైన వాటిని రికవరీ చేస్తూనే ఉన్నవాటిని హద్దులు నిర్ణయించి వాటిని కాపాడాలన్నారు....

# 'ఇందిరమ్మ' పేరు పెడితే ఇండ్లు ఇచ్చే ప్రసక్తే లేదు

- మోదీ ప్రభుత్వం మంజూరు చేసే ఇండ్లకు ఇందిరమ్మ పేరెట్లా పెడతారు?
- కొత్త రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధాని ఫోటో కూడా ఉండాల్సిందే
- కేంద్రం ఉచితంగా బియ్యం ఇస్తుంటే...పీఎం ఫోటో ఎందుకు పెట్టడం లేదు?
- రేషన్ కార్డుపై ప్రధాని ఫోటో పెట్టకపోతే... రాష్ట్రానికి ఉచిత బియ్యం ఎందుకివ్వాలి?
- లేనిపక్షంలో నేరుగా పేదలందరికీ కేంద్రమే ఉచితంగా బియ్యం, ఇండ్లు ఇచ్చే విషయాన్ని ఆలోచిస్తాం...
- గత పదేళ్లలో దావోస్ పెట్టబడులపై శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా?
- ఈ ఫార్ములా రేస్ కేసులో కేటీఆర్ ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు మూటలు అందగానే కేసును అటకెక్కించారా?
- అవినీతిలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది
- రేవంత్ రెడ్డి గురువు కేసీఆరే
- ఎన్నికలెప్పుడొచ్చినా కరీంనగర్ కార్పొరేషన్ ఇగ బీజేపీదే...
- బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుండి నిధులు తెచ్చి కరీంనగర్ ప్రజలందరికీ ఉచితంగా నీళ్లందిస్తా...
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు...
- బండి సంజయ్ సమక్షంలో కరీంనగర్ మేయర్ సునీల్ రావు, ఇద్దరు కార్పొరేటర్లు చేరిక

కరీంనగర్ వెలుతురు జనవరి 25:



ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసే ఇండ్లకు 'ఇందిరమ్మ' పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ బియ్యంపై ప్రధాని ఫోటో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఇకపై కొత్త రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధానమంత్రి కూడా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉచిత బియ్యం ఎందుకు సరఫరా చేయాలని ప్రశ్నించారు. అవసరమైతే కేంద్రమే నేరుగా పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసే విషయాన్ని ఆలోచిస్తామని స్పష్టం చేశారు. దావోస్ వేదికగా లక్షల కోట్ల రూపాయల పెట్టబడులపై ఎంఓయూలు జరిగాయంటూ జరుగుతున్న ప్రచారమంతా హంబక్ అని కొట్టిపారేశారు. గత పదేళ్లలో 5 లక్షల కోట్ల రూపాయలకుపైగా పెట్టబడులు రాబోతున్నాయని అవగాహన ఒప్పందాలు చేసుకున్నారని, ఆచరణలో మాత్రం పదో వంతు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. "రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 2014 నుండి నేటి వరకు దావోస్ పెట్టుబడులకు సంబంధించి ఎంత మొత్తంలో ఎంఓయూలు జరిగాయి? ఎంత మందికి ఉద్యోగాలిస్తామన్నారు? ఆచరణలో ఎన్ని పెట్టబడులు వచ్చాయి? ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలి" అని సవాల్ విసిరారు.

శనివారం రోజున కరీంనగర్ లోని ఎస్ బీఎస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ సునీల్ రావుతోపాటు ఇద్దరు కార్పొరేటర్లు, వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారందరినీ బీజేపీలో సాదరంగా ఆహ్వానిస్తూ బండి సంజయ్ కాషాయ కండువా కప్పారు. అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగించారు... ఏమన్నారంటే....

నరేంద్రమోదీ నాయకత్వంపై నమ్మకంతో, పార్టీ సిద్ధాంతాలు నమ్మి బీజేపీలో చేరుతున్న కరీంనగర్ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు స్వప్న, శ్రీదేవిలకు సాదర స్వాగతం. బీజేపీలో మీ చేరిక వందకు వంద శాతం ఉపయోగపడుతుంది. బీజేపీలో చేరుతామని చాలా మంది వస్తున్నారు... అయితే భూకబ్జాలకు పాల్పడే వారిని బీజేపీలో చేర్చుకోబోం. కరీంనగర్ అభివృద్ధికి నిధులు తెచ్చిందెవరో నిన్నటి కేంద్ర మంత్రి రాకతో ప్రజలకు తేటతెల్లమైంది. ఇకపై ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీదే.

కేంద్రం నుండి నిధులు తెచ్చినా గత 10 ఏళ్లుగా ఏనాడూ బీఆర్ఎస్ నన్ను పిలవలేదు. స్మార్ట్ సిటీ పైసలు రాకుండా నేను కొట్లాడి తెస్తే నన్ను పిలవకుండా బీఆర్ఎస్ నేతలు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే నేను కొట్లాడితేనే ఆ నిధులను కేసీఆర్ మంజూరు చేశారు. ఇంత కష్టపడ్డా నన్ను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా ఇబ్బంది పెట్టారు. మోదీ ప్రభుత్వం అందించిన నిధులవల్లే కరీంనగర్ లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు నిన్నటి కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ మీటింగ్ తో అర్ధమైంది.

బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయాయి. బీఆర్ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ నడుస్తోంది. కేసీఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారు. రేవంత్ రెడ్డి గురువు కేసీఆరే. అందుకే ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, డ్రగ్స్, ఫాంహౌజ్ సహా స్కాంలన్నీ మరుగునపడ్డాయి. ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ రేపే అరెస్ట్ అంటూ.... నెల రోజులు ఊదరగొట్టి ఏం సాధించారు?.

కేటీఆర్ అరెస్ట్ కు అన్ని ఆధారాలున్నాయని సీఎం చెప్పిన తరువాత కూడా ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?. కేసీఆర్ ఢిల్లీలో కప్పం కట్టగానే ఈఫార్ములా కేసును అటకెక్కించారు. గ్రీన్ కో వంటి సంస్థలను భయపెట్టడంవల్ల ఏం లాభం?. గ్రీన్ కో సంస్థ నుండి కాంగ్రెస్ పార్టీకి చందాల రూపంలో పైసలు ముట్టాయి. పార్టీ చందాల పేరుతో పైసలు తీసుకుని మళ్లీ ఆ సంస్థనే ఇబ్బంది పెట్టడం ఎంత వరకు కరెక్ట్?.

ఇప్పుడు దావోస్ పెట్టుబడులతో సిగ్గు లేకుండా ప్రచారం చేసుకుంటున్నారు. 2014 నుండి ఇప్పటి వరకు దావోస్ పర్యటనల్లో ఎన్ని పెట్టుబడులుకు ఎంఓయూలు జరిగాయి? ఎంత మందికి ఉద్యోగాలిస్తామన్నారు?. ఆచరణలో ఎన్ని పెట్టబడులు వచ్చాయి? ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో శ్వేత పత్రం విడుదల చేసే దమ్ము కాంగ్రెస్ కు ఉందా?. బీఆర్ఎస్ స్కాంలపై దారి మళ్లించేందుకు దావోస్ పెట్టుబడుల జాతర పేరుతో ప్రచారం చేసుకుంటున్నారు.

ఫీజు రీయంబర్స్ మెంట్ అందక లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నరు. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో పేదలకు వైద్యం అందక చస్తున్నా పట్టించుకోరు. పెండింగ్ బిల్లులు రాక మాజీ సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్నా స్పందించరు.

గ్రామాల్లో, పట్టణాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయంటే కేంద్రం నిధులే కారణం. కేంద్రం నిధులిస్తే... దొబ్బిపోతున్న పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే... కేంద్రం నుండే నిధులు తెచ్చి కార్పొరేషన్ ప్రజలందరికీ 24 గంటలపాటు నీళ్లందిస్తాం.





సింగపూర్ మీనం ఒక వైపు మృగరాజు మరో వైపు
Merlion రాజరికపు చిహ్నం
కడలి కెరటాలైన కారడవి ఐనా
కష్టం అంటూ వస్తే కలిసి ఉండాలి
కడ వరకు తుది శ్వాస వరకు పోరాడే తత్త్వం

అవకాశాలు లేవని వనరులు అసలే లేవని అభివృద్ధి
ఆపలేదు ఆకాశమే హద్దు గా ఎదిగిన దేశం
కని విని ఎరుగని రీతిగా అభివృదయిన ప్రదేశం

భూ భాగం చిన్నదని
ఎటు చూసినా సముద్రమేనని
తాగేందుకు నీరు కూడా దొరకదని
బెంగ పెట్టుకోలేదు ...
పాతాళం వరకు తానై పెరిగిన దేశం

వర్షపు నీరుని వడిసి పట్టుకొని
సాగర మధనం చేసి మరి సాధించి
చూపించిన దేశం

ఆకాశమే తన హద్దు లాగా
అవకాశాలన్నీ అందిపుచ్చుకుంది
అవని అంతటికి వారధి అయ్యింది

తన వాని ప్రపంచానికి వినిపించింది
ఎందరికో ఇదే ప్రపంచమైంది

అవినీతి కి చరమ గీతం పాడింది
సమయపాలనలో ఖశ్చితం
నిబంధనలు నిక్కచ్చి గా పాటించడం
శుభ్రత భద్రత ముఖ్యం అనడం
సింగపూర్ కె ప్రత్యేకం

బగ బగ మండే భానుడు ఒక వైపు నిత్యం పలకరించే
వర్షం ఒకవైపు దూరం ఎంతైనా
ప్రయాస లేని ప్రయాణం
ప్రమాదం అంటే తెలియని ఆవాసం

క్యాసినో లకి కొదవే లేదు
కార్డు ఉంటె అదుపే లేదు
అన్ని ఉన్నా ఏది ఉచితం కాదు ఆదమరిస్తే ఎంతటి
వారికైనా ఊసలు లెక్కపెట్టక తప్పదు ....

డాక్టర్ ప్రసాద్ కస్తూరి

# జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకల్లో రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు సత్యరాజ్ ఉపారపు

ఇంద్రవెల్లి వెలుతురు జనవరి 25:

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఇట్టి వేడుకల్లో రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు సత్యరాజ్ ఉపారపు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కూడలిలో పోలీస్ స్టేషన్ నుండి అంజి రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి ప్లే కార్డ్స్ ను చేత పట్టుకుని, ఓటు హక్కు గురించి నినాదాలు చేస్తూ అలాగే మానవహారంగా ఏర్పడి ప్రతి ఓటరు తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును నిజాయితీగా వేయాలని ప్రతిజ్ఞ చేశారు. సందర్భంగా సత్యరాజ్ మాట్లాడుతూ ప్రతి 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని,ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు విలువ గురించి తెలుసుకొని ఎన్నికలలో ఓటును డబ్బుకు అమ్ముకోకుండా, సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.కార్యక్రమంలో స్థానిక అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.



https://epaper.velthuru.com
ఆదివారం 26 జనవరి 2025
వెలుతురు



# జాన్వీతో పుష్ప-3లో స్పెషల్ సాంగ్..!

దేవర సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా అతిలోక సుందరి శ్రీదేవి కూతురు, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. అయితే ఈ సినిమా ఆమెకి డ్రీమ్ కాలేకపోయింది. ఆమె పాత్రకు సినిమాలో పెద్ద స్కోప్ లేకపోవడంతో సినీ ప్రేమికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కాగా, ఆమె సొగసు, డాన్సులకు మాత్రం ఫిదా అయిపోయారు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్ ప్రాజెక్ట్స్ తో పాటు చరణ్-బుచ్చి బాబు కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తున్నారు. ఇదిలా ఉండగానే టాలీవుడ్ కి చెందిన ఓ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జాన్వీపై కన్నేశాడు. ఏమైందని ఆశ్చర్యపోతున్నారా? ఇంతకీ ఏం జరిగిందంటే..సినిమా టికెట్‌లు. సుకుమార్, అల్లు అర్జున్, దేవి శ్రీ ప్రసాద్ ఈ ముగ్గురి కాంబినేషన్ లో పాన్ ఇండియన్ షేక్ చేసిన ఫ్రాంచైజీ 'పుష్ప'. పుష్ప 1 సినిమాలో 'ఊ అంటావా.. ఊఊ అంటావా' అనే స్పెషల్ సాంగ్ తో సమంత ఉర్రూతలూగించా, 'పుష్ప 2'లో శ్రీలీల 'కిస్సిక్'మనిపించింది. ఈ నేపథ్యంలోనే ఓ ఆంగ్ల మీడియా ఛానెల్ 'పుష్ప' మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ తో మాట్లాడుతూ 'పుష్ప 3'లో స్పెషల్ సాంగ్ ఎవరు చేయనున్నారని ప్రశ్నించాడు. దీనికి దేవి సమాధానమిస్తూ.. " 'పుష్ప 2'లోని కిస్సిక్ పాటలో ఎవరు నటించినా అంతర్జాతీయ స్థాయిలో పాపులర్ అవుతారని మాకు ముందే తెలుసు. శ్రీలీల అద్భుతమైన డ్యాన్సర్ కాబట్టి ఆమెను తీసుకుంటే బాగుంటుందని మేకర్స్‌కు చెప్పాను. ఎంతోమంది అగ్ర కథానాయికలు మొదటిసారి నా కంపోజిషన్‌లోనే ప్రత్యేక గీతాల్లో అలరించారు. పూజా హెగ్డే, సమంత, శ్రీలీల, కాజల్ అగర్వాల్ వీళ్లందరూ అగ్రస్థానంలో ఉన్నప్పుడే ఐటెమ్ సాంగ్‌ల్లో నటించారు. ఇక పుష్ప 3 సినిమాలో ఐటెమ్ సాంగ్‌లో కనిపించేవారి గురించి ఎప్పటి నుంచో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై దర్శక నిర్మాతలు తుది నిర్ణయం తీసుకుంటారు. పాట ఆధారంగా హీరోయిన్‌ను ఎంపిక చేస్తారు. మంచి డ్యాన్సర్లు అయితే బాగుంటుంది. సాయి పల్లవి డ్యాన్స్‌కు నేను అభిమానిని. అలాగే జాన్వీ కపూర్ అద్భుతమైన డ్యాన్సర్. ఆమె పాటలు కొన్ని చూశాను. శ్రీదేవిలో ఉన్న గ్రేస్ ఆమెలో ఉంది. జాన్వీ అయితే ఆ పాటకు సరైన ఎంపిక అని నేను అనుకుంటున్నా. ఇలాంటి పాటలు హిట్ కావడానికి డ్యాన్స్ కూడా ముఖ్య కారణం" అని అన్నారు.



## సైఫ్ అలీఖాన్ నిందితుడి కస్టడీ పొడిగింపు

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేసిన కేసులో నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ పోలీస్ కస్టడీని మరో ఐదు రోజులు పొడిగించారు. షెహజాద్ పోలీస్ కస్టడీ శుక్రవారంతో ముగియడంతో బాంద్రా పోలీసులు అతడిని ముంబై కోర్టులో ప్రవేశపెట్టారు. నిందితుడి నుంచి మరిన్ని రాబట్టాల్సి ఉందని, కాబట్టి అతడి కస్టడీని మరో వారం రోజులు పొడిగించాలని కోరారు. దాంతో కోర్టు అతడి పోలీస్ కస్టడీని మరో ఐదు రోజులు పొడిగించింది. ఈ నెల 29 వరకు నిందితుడి పోలీస్ కస్టడీని పొడిగిస్తున్నట్లు పేర్కొన్నది. కాగా ఈ నెల 16న బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ షరీఫ్ ఇస్లాం సెహజాద్ దొంగతనం కోసం బాంద్రాలోని సైఫ్ అలీఖాన్ ఇంట్లో చొరబడ్డాడు. అదిచూసి సైఫ్ అలీఖాన్ అతడిని పట్టుకోగా చేతిలో ఉన్న కత్తితో అతడిపై దాడి చేశాడు. ఈ ఘటనలో సైఫ్ ఛాతీలో, వీపులో కత్తిగాట్లు పడ్డాయి. దాంతో సైఫ్ అతడిని విడిచిపెట్టాడు. అనంతరం కుటుంబసభ్యులు సైఫ్ అలీఖాన్‌ను ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత కోర్టులో హాజరుపర్చారు. కోర్టు ముందుగా వారం రోజుల పోలీస్ కస్టడీ విధించింది. ఆ పోలీస్ కస్టడీ నేటితో ముగియడంతో పొడిగింపు కోరుతూ ఇవాళ మరోసారి కోర్టులో హాజరుపర్చారు. దాంతో కోర్టు అతడి పోలీస్ కస్టడీని మరో ఐదు రోజులు పొడిగించింది. కాగా మహ్మద్ షరీఫ్ ఉల్ ఇస్లాం సెహజాద్ ఏడు నెలల క్రితమే మేఘాలయలోని డౌకీ నది దాటి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. అతడు భారత్‌లో విజయ్‌దాసుగా పేరు మార్చుకుని నివసిస్తున్నట్లు వెల్లడించారు.



## కాలేజీలకు డుమ్మాకొట్టి ఆడిటోరియంలకు వెళ్లేదాన్ని - సాయిపల్లవి

తెలుగు, తమిళం, మలయాళ, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న నటీమణుల్లో ఒకరు సాయిపల్లవి. ఈ భామ తాను చదువుకున్న కోయంబత్తూరులోని ఎవిలా స్కూల్ వార్సికోత్సవాన్ని ముఖ్యఅతిథిగా హాజరైంది. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను షేర్ చేసుకుంది. ఈవెంట్‌లో సాయిపల్లవి మాట్లాడుతూ.. నేనిక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది. కేవలం నా జ్ఞాపకాల వల్ల మాత్రమే కాదు.. నా స్కూల్ టైంలో ఎక్కువగా ఈ ఆడిటోరియంలోనే ఉండేదాన్ని. క్లాస్‌కు డుమ్మా కొట్టి.. ఇక్కడికొచ్చి డ్యాన్స్ చేసేదాన్ని. నేను చాలా ఇంటెలిజెంట్ స్టూడెంట్‌నని మీరనుకుంటున్నారని నాకు తెలుసు. నేను కేవలం అటెండెన్స్ ఇచ్చేసి.. ఇక్కడే రోజంతా ప్రాక్టీస్ చేసేదాన్ని. కానీ అప్పుడు నాకా విషయం తెలియదు.. నాకిప్పుడు తెలిసిందేంటంటే.. నిజానికి నేనేం చేస్తున్నానో టీచర్లకు బాగా తెలుసు. వాళ్లు అలా చేయడం వల్ల చాలా యంగ్ ఏజ్‌లోనే నాకు స్టేజ్ ఫియర్ పోయింది. నేనిక్కడి దాకా వచ్చేందుకు నాకు సపోర్ట్‌గా నిలిచారంటూ చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో ఆందోళన కలిగించే విషయాలు చాలా ఉన్నాయి. నేను చిన్నప్పుడు ఉన్నదానికంటే ఇప్పుడు చాలా ఎక్కువ విషయాలు మన దృష్టి మరల్చుతున్నాయి. మీరు నిజంగా ఎవరో తెలుసుకోవడానికి మీతో మీరు సంభాషించుకోవాలని సూచించింది సాయిపల్లవి. ఇష్టంగా డ్యాన్స్ చేయడం, మెడిసిన్ చేయడం, మంచి మనిషిగా ఉండటం అంటే ఏమిటో తెలుసుకోవడం, క్రమశిక్షణ వల్ల నాకు లభించిన ప్రతిదాన్ని నేను పొందుతాను. పిల్లలతో నా పంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఈ ఏడాది చివరలో మళ్లీ స్కూల్‌కు వస్తాను.. అని చెప్పింది సాయిపల్లవి.



## ప్రతిదాన్ని చివరిగా భావించే దశలో ఉన్నా - సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు మళ్లీ చాలా కాలం తర్వాత బిజీగా మారిపోయారు. వరుస ఈవెంట్స్‌లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే, జీవితంలో ప్రతి దాన్ని చివరిదిగా భావించే దశలో తాను ఉన్నానని సామ్ తాజాగా తెలిపారు. ఈ మేరకు ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. సాధారణంగా ఉండే సినిమాలను ఎన్నో అంగీకరించొచ్చున్నారు. తాను మాత్రం కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. వంద శాతం నమ్మితేనే ఆ పాత్రలను చేస్తానని, లేకపోతే చేయలేనని తెలిపారు. సవాలుగా అనిపించే పాత్రలనే ఎంపిక చేసుకుంటున్నట్లు వెల్లడించారు. రాజ్ అండ్ డీకే ఎక్కువగా సవాలుగా అనిపించే పాత్రలనే రూపొందిస్తున్నారని.. వారితో వర్క్ చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉంటుందని సామ్ చెప్పుకొచ్చారు. గొప్ప సినిమాలో నటించాననే ఫీల్ రాకపోతే వర్క్ చేయలేనని సామ్ వివరించారు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ Rakt Brahmand వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.



## ఏదీ రాసుకుంటారో రాసుకోండి - సారా అలీఖాన్

బాలీవుడ్ నటి, సైఫ్ అలీ ఖాన్ కూతురు సారా అలీ ఖాన్ ఎప్పుడు హాట్ టాపిక్ గా నిలుస్తుంటుంది. ఆమె నటన పరంగా పర్వాలేదు. సోషల్ లైఫ్ లో మాత్రం అల్వేస్ ట్రెండింగ్. ఆమె జెన్ జీ నటి. ఆమె బిహేవియర్ కూడా అలాగే ఉంటుంది. పార్టీస్, ఫ్రెండ్స్, ట్రిప్స్, యాక్సెంట్ అని డిఫరెంటే. అయితే ఆమె ట్రిప్స్ కు రెగ్యులర్ వెళ్లే విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆమె డేటింగ్ లైఫ్ పై అనేక వార్తలు ప్రచారం అవుతుంటాయి. మరి తాజాగా ఓ ఆసక్తికర ఘటన జరిగింది. అదేంటంటే..సారా అలీ ఖాన్ ఎంత పెద్ద మహాశివుడి భక్తురాలో ఆమె ఫాలోయర్స్ కి బాగా తెలుసు. ఆమె తరుచుగా కేదార్నాథ్ ఆలయాన్ని సందర్శించే విషయం తెలిసిందే. ఇటీవలే ఏపీలోని శ్రీశైల మల్లిఖార్జున స్వామిని కూడా దర్శించుకున్నారు. ఇదంతా పక్కనా పెడితే.. ఆమె యాక్టర్ అరుణ్ బజ్వా ప్రతాప్ తో కేదార్నాథ్ వెళ్లిన ఫోటోలు ఇంటర్నెట్ లో సంచలనం సృష్టించాయి. వీళ్లిద్దరు స్నేహితులు మాత్రమే కాదు డేటింగ్ లో ఉన్నారని గుసగుసలు వినిపించాయి. ఇది ఇలా ఉండగానే రాజస్థాన్ లో వీరిద్దరూ ఒకే ప్రదేశంలోని ఫోటోలని వేరువేరుగా షేర్ చేశారు. దీంతో ఈ వార్తలకు మరింత ఊపు వచ్చింది. ఈ నేపథ్యంలోనే అర్జున్ బజ్వా మరింతా ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం వైరల్ గా మారింది. ఆయన ఏమన్నారంటే. రీసెంట్ గా బజ్వా, సారాల రిలేషన్షిప్ గురించి అనేక వార్తలు ప్రచారం అవుతున్నాయి. దీనిపై బజ్వా స్పందిస్తూ.."ఎవరు ఏది రాయాలి అనుకుంటే అది రాస్తారు. అది వారి డ్యూటీ. ఎవరు చేయాల్సిన పనిపై వారు దృష్టి సారించడం మంచిదే. నేను కూడా నేను చేయాల్సిన పనిపై దృష్టి సారిస్తున్న" అన్నారు. దీంతో కొందరు ఆ జంటకు ప్రైవసీ ఇవ్వాలని అభిప్రాయాలూ వ్యక్తం చేస్తుంటే. మరికొందరు ఆయన వార్తలను ఖండించలేదు కాబట్టి.. వాళ్లిదరు డేటింగ్ లో ఉన్నా వార్తలు నిజమే అంటూ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.



## కాంచన 4లో ఆ ఇద్దరు హీరోయిన్లకు ఛాన్స్

హార్రర్ కామెడీ జోనర్ సినిమాలకు దక్షిణాదితోపాటు ఉత్తరాది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ఫ్రాంఛైజీ కాంచన. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ కాంపౌండ్ నుంచి ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటికే మూడు పార్టులు రాగా.. ఇప్పుడిక కాంచన 4 టైం కూడా వచ్చేసింది. ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయని తెలిసిందే. అంతేకాదు బీటౌన్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత మనీశ్ షా ప్రకటించాడు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను ఫైనల్ చేయాల్సి ఉందని ఇప్పటికే ఓ చిట్‌చాట్‌లో చెప్పాడు మనీశ్ షా. కాంచన 4 జనవరి లేదా ఫిబ్రవరి 2025లో సెట్స్‌పైకి వెళ్లనుందని.. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కించబోతున్నామని చెప్పారు. ఈ మూవీ రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. కాంచన 4 గురువారం ప్రారంభమైంది. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత డిజిటల్ విడుదల అవుతుందని మనీష్ షా స్పష్టం చేశారు. హిందీ వెర్షన్ కూడా జాతీయ స్థాయిలో విడుదలవుతుందన్నారు మనీశ్ షా. కాంచన సిరీస్‌కు హిందీలో కూడా మంచి క్రేజ్ ఉంది.



# ఇంటికలను దెబ్బతీస్తున్న ప్రభుత్వాలు

- జిఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల మోతతో కుదేలు
- ధరల ప్రభావంతో అమాంతంగా పెరుగుదల



**హైదరాబాద్,జనవరి25( వెలుతురు):**
ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఊరూవాడా ప్రచారం జోరుగా సాగుతోంది. ఏడాదైనా దీనికి సంబంధించి పక్కా కార్యాచరణ జరగేలదు. గ్రామాల్లోమాత్రం కాంగ్రెస్ నేతలు ఊదరగొడుతున్నారు. పేదలు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇలా ఎంతమందికి ఇందరమ్మ ఇళ్లు కట్టిస్తారు. మిగతా పేదవారి పరిస్తితి ఏంటన్నది పాలకులు ఆలోచించడం లేదు. ప్రజలపై రకరకాల పన్నులతో పీల్చి పిప్పి చేస్తున్నారు. ఒకప్పుడు మధ్యతరగతి వారు సునాయాసంగా ఓ ఫ్లాట్ కొనుక్కోగలిగేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది నుంచి 12 లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. తెలంగాణలో రుణం తీసుకుంటే..అదనంగా ప్రభుత్వానికి మరో 50వేలు అప్పనంగా చెల్లించాల్సి వస్తోంది. గత కెసిఆర్ ప్రభుత్వం పెట్టిన భిక్ష ఇది. ఇలాంటి అడ్డగోలు విధానాలను ప్రభుత్వాలు సమీక్షించాలి. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందని అంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. రుణాలు పొందేవారిపై వడ్డీల భారం పెరుగుతోంది. జిఎస్టీ వల్ల మరింత భారం పడుతోంది. దీనికితోడు ఇల్లు కొనాలనుకుంటున్న వారిపై రాష్ట్రంలో కూడా పన్నులు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పడుతున్నాయి. వీటికి తోడు స్టీలు, సిమెంట్, లేబర్ ఛార్జీలు, ఇతరత్రా మెటీరియల్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇవన్నీ సమీక్షించాలి. అప్పుడే మధ్యతరగతి వారు సొంతంగా ఇల్లు కొనుక్కోగలరు.
తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్రం ఫోకస్

# చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్లకు నేషనల్ హైవేకు ఎంపీ రఘురందన్‌రావు హామీ



**హైదరాబాద్,జనవరి25( వెలుతురు):**
తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే అనేక మార్గాల్లో కొత్త రహదారులు మంజూరు చేశారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న పలు జాతీయ రహదారులను కూడా విస్తరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య అత్యతం రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ రహదారిని 4 నుంచి 6 వరుసలుగా విస్తరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే అందుకు సంబంధించిన పనులు ప్రారంభం కానున్నాయి. మరికొన్ని ప్రాంతాల మధ్య కొత్తగా రహదారులు నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రహదారులు నిర్మిస్తుండగా.. మరికొన్ని రోడ్లను కేంద్రం నిర్మిస్తోంది. తాజాగా తెలంగాణలో మరో నేషనల్ హైవే నిర్మాణంపై కీలక హామీ వచ్చింది. చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్ల వరకు నేషనల్ హైవే నిర్మించాలని ఎప్పట్నుంచో డిమాండ్ ఉంది. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతులు కూడా సమర్పించారు. తాజాగా.. ఆ నేషనల్ హైవేపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక హామీ ఇచ్చారు. జాతీయ రహదారి నిర్మాణం విషయాన్ని కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. స్థానిక ప్రజల ఆంకాంక్షల మేరకు రోడ్డు మంజూరయ్యేలా కృషి చేస్తానని అన్నారు. దుబ్బాక డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో పలువురు ఈ విషయంపై ఎంపీకి వినతిపత్రం అందించారు. చేగుంట -%సిరిసిల్ల మధ్య నేషనల్ హైవే చేపడితే రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడకు ఈజీగా చేరుకోవచ్చునని అన్నారు. వేములవాడ- హైదరాబాద్ మధ్య కూడా దూరం తగ్గుతుందని చెప్పారు. వారి వినతిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘునందన్ రావు ఈ రహదారి అంశాన్ని తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. నేషనల్ హైవే మంజూరుకు తాను శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి రహదారి నిర్మాణంపై చర్చిస్తానని ఎంపీ రఘునందన్ రావు హామీ ఇచ్చారు. కాగా, ఎంపీ ప్రకటనతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా ఏళ్లుగా ఈ రహదారి నిర్మాణం కోసం పోరాడుతున్నామని చెప్పారు. త్వరితగతిన రహదారి మంజూరైతే.. ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయని అంటున్నారు.


# అమృతతత్వాన్ని సంతరించుకున్న జీవనదులు

- మహాద్భుతంగా సాగుతున్న కుంభమేళ
- రాత్రివేళల్లో కళ్లు మిరుమిట్లు గొలిపేలా కుంభప్రాంత
- పుణ్యతిథుల్లో హాజరుకానున్న రాష్ట్రపతి, ప్రధాని తదితరులు



**ప్రయాగరాజ్,జనవరి25( వెలుతురు):**
దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రవహిస్తున్న ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించు కుంటాయి. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా





భావిస్తారు. ఈ నదుల్లో స్నానం చేస్తే పుణ్యం లభిస్తుందని పురణాలు చెబుతున్నాయి. మన పూర్వీకులు కూడా ఇదే చెప్పేవారు. అందుకే నదుల్లో ఆయా సమయాల్లో పుణ్యస్నానాలు చేస్తుంటారు. ఇప్పుడు కుంభమేళాలో కూడా నదీస్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతున్నారు. మహా కుంభమేళాకు సంబంధించిన రాత్రిపూట దృశ్యాలు అద్భుతంగా సాక్షాత్కరిస్తున్నాయి. రాత్రివేళల్లో మహాకుంభ మేళా దీపకాంతులతో అందంగా ముస్తాభైన నవ వధువులా కనిపిస్తోంది. మహా కుంభమేళా..ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక..ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో వేదికగా జరుగుతోంది. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు కోట్లాది మంది తరలివస్తున్నారు. జనవరి 13 ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకూ దాదాపు నలభై అయిదు రోజులపాటు జరుగుతుంది. గంగమ్మతల్లిని మనసారా పూజించడం ఈ వేడుక అసలైన పరమార్థంగా పండితులు చెబుతుంటారు. క్షీరసాగర మథనం సమయంలో ఆ సాగరంలోంచి అమృతభాండం ఉద్భవించింది. ఆ పాత్రకోసం దేవతలు- రాక్షసులు పోరాటం సాగిస్తున్నప్పుడు అందులోంచి నాలుగు అమృతపు చుక్కలు భూలోకంలోని నాలుగు నదుల్లో పడ్డాయట. దాంతో ఆ నాలుగు నదులూ అత్యంత పవిత్రతను సంతరించుకున్నాయని పురాణాలు చెబుతున్నాయి. హరిద్వార్‌లోని గంగ, ఉజ్జయినిలోని శిప్రా, నాసిక్‌లోని గోదావరి, ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో అమృత చుక్కలు పడ్డాయని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతారు. ఈ కారణంగా ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించుకున్నాయని చెబుతుంటారు. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. అందుకే అప్పుడు ఈ నదుల్లో స్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతుంటారు. ఆ ప్రత్యేక సమయాన్ని బృహస్పతీ సూర్యచంద్రుల కదలికల్ని బట్టి నిర్ణయిస్తారు. వీటి ఆధారంగానే కుంభమేళాను రెండు రకాలుగా జరుపుతారు. అవే అర్ధ కుంభమేళా, మహాకుంభమేళా. అర్ధ కుంభమేళాని ఆరేళ్లకోసారి చేస్తారు. మహా కుంభమేళా పన్నెండేళ్లకోసారి వస్తుంది. ఈ పన్నెండేళ్లకోసారి వచ్చే మహా కుంభమేళాను మాత్రం దేవతల గురువైన బృహస్పతి కదలికల్ని బట్టి నిర్ణయిస్తారు. బృహస్పతి తన రాశి చక్రాన్ని పూర్తి చేయడానికి 12 సంవత్సరాలు పడుతుంది. గనుక ఆ సమయాన్ని ఆధారంగా చేసుకునే తేదీలను ప్రకటిస్తారు. ఇప్పుడు జరుగుతోంది మహా కుంభమేళానే. మహా కుంభమేళాలో పాల్గొనేందుకు దేశం నుండి మాత్రమే కాకుండా విదేశాల నుండి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. ఈ క్రమంలోనే మహా కుంభమేళాకు సంబంధించిన రాత్రిపూట దృశ్యాలు ఇంటర్‌నెట్‌లో వైరల్ అవుతున్నాయి. రాత్రివేళ మహాకుంభం మేళా ఏర్పాట్లు చూసేందుకు తరలివస్తున్నారు. ‘‘రాత్రిపూట ఆకాశం నుండి తీసిన మహా కుంభమేళ ఫోటోలు నిజంగా హృదయాన్ని హత్తుకునేలా ఉన్నాయి. ఆ దృశ్యం ఎంత అందంగా, మనోహరంగా ఉందో మాటల్లో చెప్పలేం. కళ్లతో చూడాల్సిందే..మహాకుంభమేళా ఏర్పాట్లు పగటిపూట మాత్రమే కాదు.. రాత్రిపూట కూడా ప్రజల్లో ప్రత్యేక ఆకర్షణగా మిగిలిపోతుందనే చెప్పాలి. 'హర్ హర్ గంగే' అనే నామం జపిస్తూ ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఇకపోతే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు ప్రముఖులు ప్రయాగ్‌రాజ్‌కు రానున్నారని, దీనితో పాటు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కూడా ఇక్కడే జరగనుందని యూపీ సీఎం యోగి వివరాలు వెల్లడించారు. అలాగే, జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా ..ప్రముఖుల రాక పెరుగనుంది. ఈ మేరకు ఫిబ్రవరి 5న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహాకుంభమేళాని సందర్శించే అవకాశం ఉందని సమాచారం. జనవరి 27న జరిగే మహా కుంభమేళలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి 10న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాగ్‌రాజ్‌ని సందర్శిస్తారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా నగరంలో నిర్వహించే పలు ప్రధాన కార్యక్రమాలకు హాజరు కానున్నట్లు తెలిసింది. ఫిబ్రవరి 1న జరిగే కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ కూడా పాల్గొంటారని భావిస్తున్నారు. జనవరి 27న హోంమంత్రి అమిత్ షా తన షెడ్యూల్ ప్రకారం మహాకుంభ్‌లో పాల్గొంటారు. ఆయన సంగమంలో పవిత్ర స్నానం చేయనున్నారు. గంగపూజ నిర్వహించి అధికారులతో సమావేశం కానున్నారని తెలిసింది. ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా మహాకుంభమేళాకు జనం మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్ రాజ్ ప్రాంతంలో జనసమూహ నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థను మరింత మెరుగుపరచడపై సీఎం అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఈ సమయంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం ప్రయత్నం

- టిడిపి ప్రయత్నాలు ఫలించేనా ?

**అమరావతి,జనవరి25( వెలుతురు):**
ఎన్టీఆర్‌కు భారతరత్ కోసం ఇప్పుడుమరోమారు టిడిపి గట్టిగా పట్టబట్టే అవకాశం ఉంది. ఎందరికో భారతరత్న వస్తున్నా..ఎన్టీఆర్‌కు దక్కడం లేదు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలని టీడీపీ బలంగా కోరుతోంది. ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా ఉంది. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే దళిత్ ఐకన్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీ రామ్‌కు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ కూడా ఎప్పటి నుంచో ఉంది. గతంలో చాలాసార్లు బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి ఈ డిమాండ్‌ను కేంద్రం ముందుంచారు. అలాగే సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, వీర్ సావర్కర్, జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలె, బీహార్ తొలి సీఎం శ్రీకృష్ణ సింగ్, బీపీ మండల్, ఒడిశా మాజీ సీఎం బీజూ పట్నాయక్ తదితరులు కూడా భారతరత్న రేసులో ఉన్నారు. ఈసారి దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నను ఎవరికి ప్రకటిస్తారన్న అంశంపై ఆసక్తికర చర్చ మొదలయ్యింది. ఎప్పటిలానే పలువురు రాజకీయ ప్రముఖులకు భారత రత్న ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రిపబ్లిక్ డే వేళ త్వరలోనే భారత రత్న పురస్కారాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. మరి భారతరత్న పురస్కారం రేసులో ఉన్న ప్రముఖులను పరిశీలిస్తే.. భారత రత్న పురస్కార రేసులో ధివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా, ధివంగత మాజీ ప్రధాని



మన్మోహన్ సింగ్ ముందున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. గత ఏడాది అక్టోబర్ మాసంలో రతన్ టాటా కన్నుమూశారు. ముందు నుంచే ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. మరణానంతం ఈ డిమాండ్ మరింత బలపడింది. రతన్ టాటాకు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం కూడా చేసింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గత ఏడాది డిసెంబరు 26న కన్నుమూశారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీతో పాటు కొందరు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు కూడా కోరుతున్నాయి. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మృతి స్థల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇస్తే ఆశ్చర్యపోనక్కర్లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. కాంగ్రెస్‌తో సుదీర్ఘ అనుబంధం కలిగిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి 2019లో భారత రత్న ఇచ్చిన మోదీ సర్కారు.. 2024లో మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించడం విశేషం. ఈ సారి మూడు లేదా నాలుగురికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. రిపబ్లిక్ డేకి ముందు లేదా ఆ తర్వాత దీనికి సంబంధించి ప్రకటన వచ్చే అవకాశమున్నట్లు సమాచారం. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికల ఉండటంతో.. ఆ తర్వాత భారతరత్న పురస్కారాలను ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.కాగా గత ఏడాది (2024) ఐదుగురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్, బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారత రత్న ప్రకటించారు. తొలిసారిగా ఒక సంవత్సరంలో ఎక్కువ మందికి భారతరత్న ప్రకటించడం విశేషం. గతంలో 1999లో నలుగురికి భారత రత్న ప్రదానం చేయడమే ఇప్పటి వరకు గరిష్ఠంగా ఉంది. 1954 నుంచి ఇప్పటి వరకు భారత రత్న పురస్కారం జాబితాలో చోటు దక్కించుకున్న వారి సంఖ్య 53కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

# విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరం

- త్వరలో గ్రేటర్‌లో కలవనున్న 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు

**హైదరాబాద్,జనవరి25( వెలుతురు):**
హైదరాబాద్ మహా నగరం విశ్వ నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచంలోని టాప్ సిటీల్లో హైదరాబాద్ కూడా ఒకటిగా నిలుస్తోంది.

లండన్, న్యూయార్క్ వంటి ప్రపంచస్థాయి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ట్రైసిటీలు ఉండగా.. నగర విస్తరణలో భాగంగా ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని కూడా నిర్మిస్తున్నారు. దాదాపు 20 వేల ఎకరాల్లో ఈ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకోనుంది. ఇక నగర విస్తరణలో భాగంగా సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని పెంచాలని భావిస్తోంది. ఔటర్ రింగు రోడ్డు వరకూ జీహెచ్ఎంసీని విస్తరణపై దృష్టిపెట్టింది. 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లనను గ్రేటర్‌లో కలపాలని భావిస్తోంది. ఈ క్రమంలో సాధ్యాసాధ్యాలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

ఇప్పటికే మున్సిపల్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా.. త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు సమచారం. జీహెచ్ఎంసీ కాకుండా ఓఆర్ఆర్ లోపల 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ నగరంతో పోలిస్తే అభివృద్ధిలో ఇవి వెనుకబడ్డాయి. నగరం వేగంగా విస్తరిస్తున్న క్రమంలో ఓఆర్ఆర్ వరకూ ఒకేవిధంగా అభివృద్ధి చేసేందుకు వాటిని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com